అమృతాంజనము
నొప్పులకు
దివ్యామృతము
అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4. బొంబాయి-1. కలకత్తా-7

Regd. No M 1118

సంపుటం 46 సంచిక 129

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

మంగళవారం 4-8-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

వరదదెబ్బతిన్న ప్రాంతాలలో భూమిశిస్తు వసూలు నిలుపుదల

శాసనసభలో మంత్రి రంగారెడ్డి ప్రకటన: లక్ష ఎకరాల ముంపు

పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో బీభత్సం: 1150 ఇళ్లు నాశనం

హైదరాబాదు, ఆగస్టు 3: "ఇటీవల వచ్చిన వరదల వల్ల పశ్చిమగోదావరిజిల్లాలో తణుకు, కొవ్వూరు, భీమవరం, ఏలూరు, నరసాపురం తాలూకాలూ, కృష్ణాజిల్లాలో కైకలూరు తాలూకా విపరీతంగా నష్టపడినవి. పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 116 గ్రామాలకు వరదదెబ్బ తగిలింది. పంటచేలు నీటిలో మునిగినవి. కైకలూరుతాలూకాలో ఎన్ని గ్రామాలు నష్టపడినదీ వివరంగా తెలియదు" అని శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవ్వాళ చెప్పారు.

రెవిన్యూమంత్రి శ్రీ రంగారెడ్డి వరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించిచ్చి ఈ ప్రకటన చేశారు. వరదనష్టిపై శాసనసభలో కొందరుగంటల చర్చ జరిగింది. యుద్ధప్రగడ, తిమ్మిరెడ్డి వరదలవల్ల తీవ్రనష్టం జరిగినదని మంత్రి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "760 పూరిండ్లూ, 400 పెంకుటిండ్లు కొట్టుకుపోయినవి. దాదాపు లక్షఎకరాల పంటచేలకు దెబ్బతగిలింది. చాలా పోట్ల కోడ్లకు గండ్లుపడినవి. చెరువులు బహుశా గండ్లుపడినవి. ఏలూరు—విజయవాడ మధ్య రైలుమార్గానికి కండి పడినది. 80 పశువులు కనిపించకుండా పోయినవి. అదృష్టవశాత్తు ప్రాణనష్టమేమీ జరగలేదు."

"వరదనీటిని అవతలికి పంపించి, నష్టపడినవారికి తగు సహాయం చేసే ఏర్పాట్లు జిల్లాకలెక్టరు పంట చేశారు. ఇండుపోయినవారిలో ఒక్కొక్కరికి రు 80 చొప్పున పంపిణీ చేసేందుకు ప్రభుత్వం డబ్బు మంజూరు చేసింది. తక్కువీలుణాలుగా ఒక్కొక్కరికి రు 500 నుంచి రు 1,000 మంజూరుచేస్తారు."

"వరదవల్ల చెడిపోయిన నిర్మాణాలను శాసనమంజూరు చేసింది. ప్రభుత్వం రు 1 అక్షరం మంజూరు చేసింది. వ్యవసాయ చెరువులూ, రోడ్లమరమ్మతు ప్రతిపాదనలను ఇప్పటికే ఆమోదించడం జరిగింది. ఇండ్లు దెబ్బతిన్నవారు ఇండ్లు కొనుచేయించుకోవేందుకు వరం కూడా సమకూర్చడం జరిగింది."

"ఈ పర్యటనలో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలుసుకొన్నాను. పరిస్థితులను చక్కదిద్దడానికి వారుచేసిన సూచనలలో చాలా భాగం ప్రభుత్వం ఆమోదించింది. భూమిశిస్తు వసూలు తాత్కాలికంగా నిలిపివేశారు. సహకార సంఘాలు సక్రమంగా పనిచేయడంలేదని వారు చెప్పినందున ఎరువులను వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం రైతులకు సప్లయి చేయిస్తుంది. మునిగిపోయిన పంటచేలకు పరిహారంగా ఎకరానికి రు 50 చొప్పున రైతులకు ఇవ్వాలనే సూచనను ప్రభుత్వం ఆమోదించలేదు."

"నూర్పిళ్ళుఅయినతరువాతమాత్రమే పంటనష్టం ఎంత జరిగినదీ తేల్చడానికి వీలుపుతుంది. పంట పూర్తిగా పోతే నిబంధనలప్రకారం శిస్తు మినహాయింపు ఇస్తారు. వ్యవసాయకూలీలకు పనులు చూపిస్తున్నారు."

"కైకలూరు తాలూకాలో మాదా ఇదివిధమైన సహాయం జరుగుతున్నది. మొత్తమీద యీ వరదవల్ల పశ్చిమగోదావరిజిల్లాలో ఆరు తాలూకాలూ, కృష్ణాజిల్లాలో రెండు తాలూకాలూ దెబ్బతిన్నవి. తూర్పు గోదావరిజిల్లాకు నష్టం సంభవించినట్లు సమాచారం రాలేదు."

"పోతే కొత్తగా ప్రాంతంలో 28,000 ఎకరాలలో పంట వేసేఅవకాశమే లేదు; ఇరవై ముప్పయివేల ఎకరాలలో కొంతపంట పండించవచ్చు ఇంకా చాలాభూమి నీటిలో మునిగిపోయినది. సాగుకు లాయకీ అయిన భూమి 1,50,000 ఎకరాలు మాత్రమే మిగిలింది."

(4 వ పేజీ చూడుడు)

భారత-పాకిస్తాన్ ఆర్థిక సమస్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2: భారత—పాకిస్తాన్ దేశాల ఆర్థిక లావాదేవీలను గూర్చి ఉభయదేశాల ఆర్థిక మంత్రులు ఇక్కడ జరుపుతున్న చర్చల అనంతరం త్వరలో సుశ్రీ కరాచీలో కార్యదర్శుల స్థాయిలో చర్చలు జరుగవచ్చునని తెలిసింది.

భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ ఎం. షోయాబ్ గత మూడురోజులలో ఇక్కడ సాగించిన చర్చలపై రేపు సంయుక్తప్రకటనలు వెలువడుతుంది.

మళ్ళీ చర్చలు కొనసాగించేందుకు ఉభయప్రభుత్వాలు అంగీకరించారట. ఇంతవరకు జరిగిన సమాలోచనలవల్ల కొన్ని స్వల్పవిషయాలపై అంగీకారం కుదిరిందనీ, విభజనకు సంబంధించిన లావాదేవీలు ఇంకా పరిష్కారం కావలసి ఉన్నాయనీ తెలిసింది. భారత దేశం తమకు రు 180 కోట్లు ఇవ్వవలసి ఉన్నట్లు పాకిస్తాన్ చేసినవాదాలలో పస ఏమీలేదని అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలించినమీద తేలిందట.

ఈ చర్చలవల్ల, ఉభయదేశాల ఆర్థిక వివాదాలకు సంబంధించిన పరిస్థితి కొంత కుదటబడిందనీ, మళ్ళీ స్నేహపూర్వక చర్చలు కొనసాగించేందుకు అవకాశం ఏర్పడిందనీ అధికారవర్గాల ద్వారా తెలిసింది.

సాయంత్రం పాకిస్తాన్ హైకమీషనరీ ఏర్పాటుచేసిన విందుకు ఉభయదేశాల ఆర్థికమంత్రులు హాజరయ్యారు. శ్రీ షోయాబ్ రేపు మధ్యాహ్నం కరాచీకి బయలుదేరి వెడతారు.

'కాంగ్రెస్‌కు సహకార నేపథ్యం కొత్తదికాదు'

ఇదివరలో శ్రీ రంగా కోరినదేనని పార్టీలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2: "సహకార నేపథ్యం కావాలని కాంగ్రెస్ నాగపూర్‌లో నిర్ణయించి నందువల్లనే స్వాతంత్ర్యపార్టీ ఏర్పడుతున్నట్లు కనిపింప చేయటానికి ఆపార్టీవారు ప్రయత్నిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్ సహకార నేపథ్యం కావాలనటం కొత్తగా నాగపూర్‌లో ప్రారంభం కాలేదు. 1930 ప్రాంతాల నుంచీ కాంగ్రెస్ ఈమాట అంటూనే వుంది." అని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇవ్వాళ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో అన్నారు.

ఇందుకు నిదర్శనంగా శ్రీ నెహ్రూ కాంగ్రెస్ చేసిన తీర్మానాలనుంచీ, తదితర వివేదికలనుంచీ ఎన్నో ఉదాహరణలు చూపించారు 1931 లో జరిగిన కరాచీ కాంగ్రెస్ భూసంస్కరణల తన లక్ష్యాలలో ఒకటిగా ఆమోదించింది 1946 కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక వ్యవసాయదారులలో సహకార పద్ధతి ప్రవేశపెట్టాలన్నది అందులోనే బహుళార్థసాధక సహకార సంఘాలు ఉమ్మడి, సేద్యం ప్రవేశపెట్టవుంది. 1947 లో డాక్టర్ రాజేంద్రప్రసాదు కాంగ్రెస్ అధ్యక్షులు గా వుండగా డాక్టర్ జె. సి. కుమరప్ప అధ్యక్షతన వ్యవసాయ సంస్కరణల సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. భారతదేశంలో వ్యవసాయ రంగంలో సహకార పద్ధతి అవసరమని రాయల్ కమిషన్ వెల్లడించిన అభిప్రాయాన్ని ఆసంఘం ఉదాహరించి ఒక నిర్ణీత ప్రమాణానికి తక్కువకాగా వుండే కమతాలకు ఉమ్మడి సహకార సేద్యం అవసరమనీ బహుళార్థ సాధక సహకార సంఘాలు ఏర్పాటు చేయాలనీ సూచించింది. సహకార సేద్యాన్ని అవసరమైతే నిర్బంధంగా ప్రవేశపెట్టాలని

(4-వ పేజీ చూడుడు)

శ్రీ క్రుష్చేవ్ అమెరికా పర్యటన ఖాయం

వాషింగ్టన్ రాజకీయవేత్తల భావం: ఆహ్వానించక తప్పదని శ్రీ నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 2: శ్రీ క్రుష్చేవ్ అమెరికా సందర్శనం యిప్పుడు ఖాయం అయిందని యిక్కడి రాజకీయవేత్తలు నేడు పేర్కొన్నారు. లేకపోతే శ్రీ నిక్సన్ మాస్కో పత్రికా విలేఖరుల సమావేశంలో అట్లా మాట్లాడి ఉండరని వీరన్నారు.

శ్రీ క్రుష్చేవ్ యిక్కడికి రావటం మంచిదేనని, యిటీలల పైట్ పాస్ సర్వించిన పెద్దలలో అన్యాయం దు శ్రీ బిన్నెవ్‌లోవరీ గూడా చెప్పి ఉన్నారు.

సోవియట్ ప్రధాని యిక్కడికి వస్తే, అమెరికాను గురించి, అమెరికా విధానాలను గురించి ఆయనకుగల అపోహలన్నీ దూరం కావలసిన శ్రీ నిక్సన్, యింకా యితర అమెరికా అధికారుల అభిప్రాయానికి అన్నట్టుగా గూడా యిప్పుడు మెసుగుతున్నారు.

క్రుష్చేవ్‌ను ఆహ్వానించక తప్పదూ-నిక్సన్

మాస్కో, ఆగస్టు 2: శ్రీ క్రుష్చేవ్‌ను అమెరికాకు రావలసినదిగా తాను ఆహ్వానించలేదని అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్, నేడిక్కడ తెలియజేశారు.

ఈ సోవియట్ నాయకుణ్ణి ఆహ్వానించలేనిది అమెరికా అధ్యక్షుడేనని, తమ సోవియట్ పర్యటన అనంతరం, విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధ్యక్షుడు స్వయం చేశారు

శ్రీ క్రుష్చేవ్ అమెరికాకు రావలసింది లేదేనో నా అభిప్రాయం ఏమిటో చెపుతాను. దీనికి అనేక విషయాలను గురించి ఆలోచించవలసి ఉంది. ఇంగులో కొన్ని సంకేతాలు కొన్ని వ్యవకలనాలు ఉన్నాయి. మొత్తమీద విచారిస్తే, ఎన్నటికైనా శ్రీ క్రుష్చేవ్‌ను అమెరికాకు ఆహ్వానించక తప్పదని నేను భావిస్తున్నాను" అని శ్రీ నిక్సన్ అన్నారు.

తమ విధానాలను గురించి, వివిధ అంశాలపైన తమ ప్రభుత్వయొక్క వైఖరిని గురించి, ఆయనకు చెప్పటానికి యత్నించానంటూ, అయినప్పటికీ ఆయనకు యింకా కొన్ని అపోహలు అట్లానే అంటిపెటుకొని ఉన్నాయనీ, స్వయంగా ఆయన అక్కడికి వచ్చి చూడటంవల్ల, ఆ అపోహలు దూరం కావటానికి అవకాశం ఉంటుందనీ అమెరికా ఉపాధ్యక్షుడు తెలియజేశారు. ఇక్కడి అమెరికా రాయబారి శ్రీ థామస్ థాంప్సన్ గృహంవద్ద ఏర్పాటైన యీ సమావేశానికి 300 మంది సాంకేతికులు, యింకా విదేశీ పత్రికావిలేఖరులు హాజరైనారు. ఈ గోష్ఠి 55 నిముషాలపాటు జరిగింది.

విదేశాలలోని సైనిక స్థావరాలను సోవియట్ యూనియన్ రద్దుచేసి నప్పటికీ, అమెరికా అట్లా ఎంచుకు చేయలేదని ఒక రష్యా విలేఖరి ప్రశ్నింపగా, నిరాయుధీకరణ ఒడంబడిక ఒకటి పటిష్టమైనప్పుడు అమెరికా స్థావరాలు పోతాయని శ్రీ నిక్సన్ సమాధానం చెప్పారు.

భీమవరం చేరువలో పట్టపగలు హత్య

హంతకుడు పోలీసుల స్వాధీనం

భీమవరం, జూలై 31 భీమవరం పురపాలక శివార్లలోని గుణిపూడి గ్రామస్థుడు వల్లకంటల యాకబోను బుధవారం నాడు బి. పాడ్రక్ హత్య చేసి పోలీసులకు స్వాధీనమైనాడు. భీమవరం పంతనుంచి యాకబ్ తిరిగి వస్తూండగా ఈ హత్య జరిగినది శవపరీక్షకు నిన్న జరిగినది పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ సి. వి. నాయుడు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

ఐవీ నెటిపాలకుల ఆధ్యాత్మిక విలువలు!

బొంబాయి, ఆగస్టు 2: ఆధ్యాత్మికప్రవృత్తి అంటే కాంగ్రెస్ పాలకులకు ఎంత న్యూనభావం ఉందో తెలియజెప్పడానికి గాను శ్రీ కె. యం. మున్షీ నేడు ఒక యథార్థమైన కథను ఉదహరిస్తూ తెలియజేశారు.

"నేను రేడియో కొనడానికి డబ్బు ఇచ్చాను, అందులో అడపిల్లలు పాడినులకు రంగు వేసుకోవడం ఎట్లానో నేర్చుకొన్నారు. అందుకు గాను నేను చేసిన ఈ దానమీద పన్ను ఉండదు. కాని ఒక దేవాలయం ఉంది. అక్కడి భగవద్విగ్రహాన్ని గురించి ఉపన్యాసాలు పాడుతూంటాయి. ఈ గుడికి నేను చేసినదానమీద పన్ను వేస్తారు. ఇదినిజం విచిత్రంగా కన్పిస్తుంది. కాని యథార్థం."

కాన్బెరా విధ్వంసం

నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— కేంబెర్రా విమానాన్ని పడగొట్టి నాశనం చేసినదానికి ఇంతవరకు పరిహారాన్ని చెల్లించడానికి పాకిస్తాన్ ఒప్పుకోలేదని నేడు లోకసభలో విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేశారు.

ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా పాకిస్తాన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే వున్నట్లు ఆవిడ తెలియజేశారు

నున కేంబెర్రాను పడగొట్టడంతో పాకిస్తాన్ ఎకరం విస్తీర్ణాన్ని, ఎకరు ఇచ్చిన విమానాన్ని, ఉపయోగించిందో విచారించగా అని ఒకరు ప్రశ్నించగా, శ్రీ నెహ్రూ పాకిస్తాన్ ఉపయోగించిన ఆ విమానం అమెరికా వారు వారికి ఇచ్చిన విమానాలలోది అని తెలియజేశారు.

ఈ విమాన నష్టంవల్ల ప్రపంచంలో చాలా దేశాల దృష్టిని ఆకర్షించిందని, అయితే ఏ పద్ధతిలో ఆకర్షించిందో మాత్రం తాను చెప్పలేనని శ్రీ నెహ్రూ ఇంకో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

లోకసభలో కేరళపై విరామతీర్మానాల నిరాకరణ

కమ్యూనిస్టుల నిర్గమనం: వర్షఋతు సమావేశ ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 3: సభాపతి శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతన లోకసభ సమావేశం నేడు ప్రారంభం అయింది.

కేరళలో కేంద్రప్రభుత్వ ప్రమేయాన్ని గురించి వచ్చిన అనేక విరామ తీర్మానాలను సభాపతి నిరాకరించారు.

కేరళలో కేంద్రం జోక్యం కలుగజేసుకున్నందుకు నిరసనగా కమ్యూనిస్టు సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

కేరళ పరిపాలనను స్వాధీనం చేసుకొంటూ రాష్ట్రపతి ప్రభుత్వపత్రం ప్రకటిని ఒకదానిని దేశీయాంగమంత్రి పండిత్ పంత్ సభముందు ఉంచటంతోనే, కమ్యూనిస్టు సభ్యులు సభనుంచి నిర్గమించారు.

రాష్ట్రపతి ప్రభుత్వపనకు తూర్పు, కేరళ గవర్నర్ పంపిన నివేదికనుగూడా సభకు అందజేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యస్. ఎ. డాంగే కోరారు. దీనికి దేశీయాంగమంత్రి తను విధిమైన హామీయిత్వనందుకు నిరసన తెలుపుతూ శ్రీ డాంగే సభనుంచి బయటికి వెళ్ళిపోయారు. తిరిగి అనుసరించి మిగతా కమ్యూనిస్టు సభ్యులు, యిద్దరు స్వతంత్ర సభ్యులు సభనుంచి నిష్క్రమించారు. కేంద్రం జోక్యానికి తాను ఖండిస్తున్నట్లు రక్షణలేకుండాపోయిందని కమ్యూనిస్టు వర్గం ఉపసాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ తెలియజేశారు. ఈ సంక్షుభితలన్నీ కేంద్రప్రమేయంయొక్క ఫలితాలేనని నిరసన్నారు.

కాథలిక్కుల అత్యాచారాలు

తరువాత శ్రీ టి. కె. యస్. మీనన్ (కమ్యూ-కేరళ) మాట్లాడుతూ, కేంద్రం జోక్యంచేసుకున్న పిమ్మట, పాయుధులైన కాథలిక్కులనంపు ఒకటి, త్రివేండ్రంలోని ఒక దేవాలయంలో ప్రవేశించి దానిని నాశనభ్రష్టుచేశారన్నారు

దేవాలయాలపట్ల కమ్యూనిస్టు కంటె కాథలిక్కులకు యింకా ఎక్కువ గౌరవముండాలని శ్రీజార్జి కొట్టుకపల్లి (కాం-కేరళ) చెప్పారు. దీనిపై సభాపతి కల్పించుకొని, యీ సమాచారాన్ని కేశీయాంగమంత్రికి పంపించారా అని శ్రీయుతులు గోపాలన్, మీనన్‌లను అడిగారు

దీనికి శ్రీ గోపాలన్ సమాధానం యిస్తూ ప్రజలపైన ఆ క్రిస్తానులపైన జరుగుతున్న యీ అత్యాచారాలను గురించి, కేంద్రం జోక్యంచేసుకొన్న మరుసటిరోజున ప్రధానమంత్రికితంతి పంపించానన్నారు. ఇలాంటి దౌర్జన్య చర్యలను అన్నిటిని నిలుపుచేయించవలసినదిగా గవర్నర్‌ను కోరి ఉన్నానని తెలుపుతూ, శ్రీ నెహ్రూ తమకు జవాబులివ్వాలనీ, యీ లేఖ అందిన పిమ్మటయిలాంటిఅత్యాచారాలను గురించి నివేదికలు యింకా అధికంగా వస్తున్నాయనీ గూడా శ్రీ గోపాలన్ తెలిపారు.

శ్రీ టి. కె యస్. మీనన్: ప్రధాని లేఖ వ్రాసి నప్పటికీ ఒక దేవాలయాన్ని తగులబెట్టి వేశారు.

త్వరలో కాలనిర్ణయం చేస్తానని సభాపతి తెలియజేశారు.

ఈ వాయిదా తీర్మానాలను సభాపతి చదువలేదు. కేంద్రం కేరళలో జోక్యం కల్పించుకోవటానికిగల కారణాలను గురించి, జోక్యం చేసుకొన్న పిమ్మట కేరళప్రభుత్వ అనుయాయులపై దౌర్జన్యం జరుపుతున్నట్లు వస్తున్న వార్తలను గురించి, జోక్యానికి ముందు జరిగిన సంఘటనలు కేంద్రమంత్రులు చేసిన ప్రసంగాలను గురించి చర్చ జరగాలని కోరుతూ యీ విరామ తీర్మానాలు వచ్చాయని సభాపతి చెప్పారు.

కేంద్రం జోక్యంచేసుకొన్న పిమ్మట సంబూద్రిపాద్ ప్రభుత్వ అనుయాయులు ప్రాణాలకు, ఆస్తిపాస్తులకు రక్షణలేకుండాపోయిందని కమ్యూనిస్టు వర్గం ఉపసాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ తెలియజేశారు. ఈ సంక్షుభితలన్నీ కేంద్రప్రమేయంయొక్క ఫలితాలేనని నిరసన్నారు.

చర్చకు త్వరలో కాలనిర్ణయం: సభాపతి హామీ

కేరళ విషయంలో రాష్ట్రపతి ప్రభుత్వపనను ధృవపరచటానికి తీర్మానం వచ్చినప్పుడు యీ విరామ తీర్మానాలలో ప్రస్తావించిన విషయాలను అన్నిటినీ చర్చించేందుకు అనుమతిస్తానని, యీ చర్చకు సాధ్యమైనంత త్వరలో కాలనిర్ణయం చేస్తానని సభాపతి తెలియజేశారు.

ఈ వాయిదా తీర్మానాలను సభాపతి చదువలేదు. కేంద్రం కేరళలో జోక్యం కల్పించుకోవటానికిగల కారణాలను గురించి, జోక్యం చేసుకొన్న పిమ్మట కేరళప్రభుత్వ అనుయాయులపై దౌర్జన్యం జరుపుతున్నట్లు వస్తున్న వార్తలను గురించి, జోక్యానికి ముందు జరిగిన సంఘటనలు కేంద్రమంత్రులు చేసిన ప్రసంగాలను గురించి చర్చ జరగాలని కోరుతూ యీ విరామ తీర్మానాలు వచ్చాయని సభాపతి చెప్పారు.

కేంద్రం జోక్యంచేసుకొన్న పిమ్మట సంబూద్రిపాద్ ప్రభుత్వ అనుయాయులు ప్రాణాలకు, ఆస్తిపాస్తులకు రక్షణలేకుండాపోయిందని కమ్యూనిస్టు వర్గం ఉపసాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ తెలియజేశారు. ఈ సంక్షుభితలన్నీ కేంద్రప్రమేయంయొక్క ఫలితాలేనని నిరసన్నారు.

కాథలిక్కుల అత్యాచారాలు

తరువాత శ్రీ టి. కె. యస్. మీనన్ (కమ్యూ-కేరళ) మాట్లాడుతూ, కేంద్రం జోక్యంచేసుకున్న పిమ్మట, పాయుధులైన కాథలిక్కులనంపు ఒకటి, త్రివేండ్రంలోని ఒక దేవాలయంలో ప్రవేశించి దానిని నాశనభ్రష్టుచేశారన్నారు

దేవాలయాలపట్ల కమ్యూనిస్టు కంటె కాథలిక్కులకు యింకా ఎక్కువ గౌరవముండాలని శ్రీజార్జి కొట్టుకపల్లి (కాం-కేరళ) చెప్పారు. దీనిపై సభాపతి కల్పించుకొని, యీ సమాచారాన్ని కేశీయాంగమంత్రికి పంపించారా అని శ్రీయుతులు గోపాలన్, మీనన్‌లను అడిగారు

దీనికి శ్రీ గోపాలన్ సమాధానం యిస్తూ ప్రజలపైన ఆ క్రిస్తానులపైన జరుగుతున్న యీ అత్యాచారాలను గురించి, కేంద్రం జోక్యంచేసుకొన్న మరుసటిరోజున ప్రధానమంత్రికితంతి పంపించానన్నారు. ఇలాంటి దౌర్జన్య చర్యలను అన్నిటిని నిలుపుచేయించవలసినదిగా గవర్నర్‌ను కోరి ఉన్నానని తెలుపుతూ, శ్రీ నెహ్రూ తమకు జవాబులివ్వాలనీ, యీ లేఖ అందిన పిమ్మటయిలాంటిఅత్యాచారాలను గురించి నివేదికలు యింకా అధికంగా వస్తున్నాయనీ గూడా శ్రీ గోపాలన్ తెలిపారు.

శ్రీ టి. కె యస్. మీనన్: ప్రధాని లేఖ వ్రాసి నప్పటికీ ఒక దేవాలయాన్ని తగులబెట్టి వేశారు.

చదవాలి-సుఖపడాలి!



దాంపత్య జీవితంలో బలహీనులయి, శారీరకమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న అనేక అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్వప్నస్కలనం, ఇతర గుప్తరోగాలు చెడ్డవే అయినను, వాటివల్ల అందరూ అనుకొనే పరిణామాలు లేవని నిరూపించిన వివరాలు, ఒకవంతు వీర్యానికి 80 వంతుల రక్తం నష్టం అవుతుంది పెద్ద అబద్ధమని రుజువుచేసిన వివరాలు, బీజాలు హెచ్చుతక్కువలు, నొప్పులువల్ల. బుద్ధి పరిపోతాలు రాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు, సుఖవ్యాధులు రాకుండానూ, వస్తే పోగొట్టుకోవటానికి అనుభవమార్గాలు, శీఘ్రస్కలన కారణమున విచారించే వారి నుద్ధరించుటకు నపీనముగా కనుగొన్న వివిధ మార్గాలు, గర్భనిరోధ మార్గాలు మొదలయిన ఇన్నో అంగులో పున్నాయి. రచన: వి. యస్. మూర్తి, యం. వి. అనేక బందల అమూల్య విషయాలు తెలుసుకొని, మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకొనటానికి మీకు నెంపే చదవగల్గి పుస్తకం వెల రూ 8-50. పోస్టు ఖర్చులు ఉచితం ఇవి క్రింద్లో త్రిమ కనుగుని 'దేశీసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రరాష్ట్రం' కి వి. పి. పార్సెల్ ద్వారా మీకు ఈ పుస్తకం చెంటనే పంపబడును. త్వరగా వ్రాయండి.

SWASTIK.

ఇప్పటి సలంలోనే విజయవాడ ఆస్పత్రి అభివృద్ధికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 2: విజయవాడలో కొత్త స్థలంలో కాక, ప్రస్తుతము ఆస్పత్రి వున్న స్థలములోనే ఆస్పత్రిని అభివృద్ధిచేయడానికి రాష్ట్రప్రభుత్వంవారు నిర్ణయించారు.

కీ॥ శే॥ కళా వెంకటరావు పునాదిరాయి వేసిన స్థలంలో కొత్తగా ఆస్పత్రిని కట్టాలా, లేక ప్రస్తుతం ఆస్పత్రి వున్న చోటనే అభివృద్ధి కార్యక్రమము జరగాలా అనే సమస్యను పరిశీలించి తమ అభిప్రాయాలు చెప్పడానికి జూలై 30 తేదీ సాయంత్రం శాసన సభాపతి శ్రీ అక్కినేనివర కాళేశ్వర రావుగారి ఇంట్లో కృష్ణాజిల్లాకు సంబంధించిన కాంగ్రెసు ప్రతినిధులు సమావేశమై ఈ సమస్యను చర్చించారు

సమావేశమునకు సభాపతి, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, డాక్టర్ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ జి. యస్. రాజు, డా॥ అర్. అచ్యుతరామయ్య, శ్రీ యం. ఆర్. అప్పారావు, కమ్మిలి అప్పారావు, పేట బాపయ్య, మగుపిళ్ళి నిట్టి ప్రభృతులు హాజరుఅయ్యారు.

డా॥ అచ్చమాంబ వున్నచోటనే ఆస్పత్రిని వృద్ధిచేయడం భావితరాల దృష్ట్యా, ఇంతవరకు జరిగిన పని దృష్ట్యా మనమంజసము గాదనీ శ్రీ కళా వెంకటరావు గారు పునాది రాయి వేసినచోటనే కట్టాలనీ విజయవాడ దినదినము వృద్ధిఅయ్యే నగరమనీ, గుంటూరులో పెద్దఆస్పత్రి వున్నదని బెజవాడలో పెద్దఆస్పత్రి కొత్తచోట కట్టకపోవడం తప్పనీ చెప్పారట

కొత్తచోట అయితే చోరిలో మరొక కొదవున్నవారికీ, పేదవారికీ అందుబాటులో వుండదనీ, వున్నచోటనే ఆస్పత్రిని వృద్ధిచేయడం మంచిదనీ కొందరు ఎత్తుగలు చెప్పారట.

మూడులక్షల రూపాయలు ప్రజలు వాగ్దానంచేసింది కనుక బస చేసివూచి ఎవరో వసూలుచేయనందున వున్నచోటనే ఆస్పత్రిని వృద్ధిచేయా ఈ సమావేశం ఫలితంగా ప్రభుత్వం నిశ్చయించింది.

ఆస్పత్రివున్నచోట కొత్త యకరాలు, ఎగరుగుండా ఆడిటోరియం కట్టదలిచిన ఎకరంన్నర స్థలము ఆస్పత్రి అభివృద్ధికి కొనుగుంటుందని ప్రభుత్వం వారు తీర్మానించారు.

దద్రానగర్ హైవేలోకి మళ్ళీ పోర్చుగీసు భయం

బాసి, ఆగస్టు 2: దాద్రా, నాగర్ హవేలీ మండలంలో పోర్చుగీసు బలగ పరిపాలన తిరిగి ఏర్పడకుండా సర్వదా నిరోధించటానికి ప్రజా ప్రతినిధులు నేడు మళ్ళీ దీక్షపూనినారు.

ఈ మండలం పోర్చుగీసు దాస్యం నుంచి బయటబడి పదిండ్లు అయింది. నాగర్ హవేలీ ఈ రోజుతో స్వాతంత్ర్యోత్సవం జరుపుకొన్నది. దాద్రా జూలై 22 న జరుపుకొన్నది.

మండల ప్రధాన కేంద్రమయిన సెల్వాసాలో ఈరోజున ఈ మండలంలోని 72 గ్రామాల ప్రతినిధులు సమావేశమైనారు. పూరంతా భారత జాతీయ పతాకాలతో, పచ్చని తోరణాలతో అలంకరించబడింది. ప్రజలు ప్రబలోత్సాహంతో మందు గుండు పాములు పేల్చి, ప్రభాత్ ఫేరీలు జరిపి, పతాక వందనోత్సవంలో పాల్గొన్నారు. విజయచిహ్నంగా ఒక స్తంభం నెలకొల్పబడింది.

ఈ మండలాన్ని భారతదేశంలో పునరైక్యం చేసి పోర్చుగీసు వారి, గోవా, దామన్, దయ్యాల విముక్తి పోరాటం తిరిగి పుంజుకుంటం చేయటానికి ప్రతినిధుల సమావేశంలో నిశ్చయించారు.

గోవా, దామన్, దయ్యాల విమోచనం సందర్భంలో భారత ప్రభుత్వం ఈ విధానాన్ని పునర్విమర్శించుకోవాలనీ, గోవన్ల ప్రతిఘటనోద్యమానికి ప్రోత్సాహం ప్రోద్బలాలు ఇవ్వాలనీ, దొంగచాటుగా జరిగే వ్యాపారాన్ని అరికట్టటానికి గట్టి చర్యలు తీసుకోవాలనీ వారు కోరారు.

ప్రస్తుతం ఈ మండలాన్ని పరిపాలిస్తున్న డాక్టర్ ఆనియో నియో పురాణో సమావేశంలో ఇట్లా అన్నారు: దాద్రా, నాగర్ హవేలీలకు విమోచనం లభించినప్పటికీ ఈ విజయం ఖాయమైనదికాదు. ఈ రెండు ప్రాంతాలూ ప్రయాణించే మార్గం తమకు కలదని పోర్చుగల్లు ప్రపంచ న్యాయస్థానంలో దావా వేసింది. ఆ న్యాయస్థానం ఏదైనా నిర్ణయం చూపించినట్లే ఇక్కడి రాజకీయపరిస్థితి తారుమారు అవుతుంది. అటువంటి పరిస్థితిలో సాయుధ విప్లవమే మార్గాంతరం. అందుకు అందరం సిద్ధంకావాలి

ఇప్పుడు ఏకమండలంగా వ్యవహరించబడుతున్న ఈ రెండు ప్రాంతాల విస్తీర్ణం 14వ చదరపు మైళ్ళు. జనాభా 46 వేలు పోర్చుగీసు దాస్యంనుంచి బయటపడిన తర్వాత ఈ అయిదేండ్లలో ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందింది. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు అయింది. దానికి అధిపతిని విమోచన మండలి నియమించింది. ఆయనే పరిపాలనాధికారి. గ్రామాలలోపంచాయతీలు ఏర్పడ్డాయి. పంచాయతీల కేంద్రమండలి సలహా సంఘంగా పనిచేస్తున్నది

CURRENCY NOTES Free Gift SALE
FIRST TIME IN MADRAS
1959 ఆగస్టు 3 వ తేదీ సోమవారం ప్రారంభం.
కొత్తగా యిచ్చి కొనువారికి ... ఉచిత బహుమానముగా
యిచ్చే కరెన్సీ నోట్సు తీసికొనరమ్మని పరుసురాం ఆహ్వానిస్తున్నారు.
అతి అందాలు-క వస్త్రములు ప్రదర్శింపబడినవి.
చీరలు .... ఇండియా అన్ని ప్రాంతాలవి
బ్లౌస్ పీసెస్ .... అన్నిరకముల చీరలకు సరిపడునవి
డ

ఆబ్కారీ కంట్రాక్టర్ల ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, ఆగస్టు 2: ఈ క్రింది వారు ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ కంట్రాక్టర్ల ఉద్యోగుల యూనియన్ (ఐ. యన్. టి. యు. సి శాఖ) కు కార్యనిర్వాహకులుగా ఎన్నికైనారు. అధ్యక్షుడు: శ్రీ ఎం. ముత్యాలయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ మలక్ షేట్ రాజలింగం, ప్రధాన కార్యదర్శి: శ్రీ యం. ఎ. రషీద్, కోశాధికారి: శ్రీ లక్ష్మయ్య.

సర్వోదయ లాండ్ రివిన్యూ నిబంధనలు

హైదరాబాద్, ఆగస్టు 1: తెలంగాణా ప్రాంతంలో ఆగస్టు 9 నుండి మళ్లీ 6 నెలలు సర్వోదయ భూయజ్ఞ హైదరాబాద్ లాండ్ రివిన్యూ నిబంధనల అమలును పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేశారు. ఆంధ్రప్రదేశ్ అంతకు ముందే సమగ్రమైన శాసనం చేసినందుకు మరికొంతకాలం పట్టవచ్చును.

కాఫీ బోర్డు

కాఫీబోర్డు సర్వేను—ఇద్దరు సీనియర్ గుమాస్తాల ఉద్యోగములకు విన్నవి. జాతుల, విన్నుతెగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి గుర్తింపబడిన యే యూనివర్సిటీనుండిగాని పట్టభద్రులైన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

జీతము స్కేలు: రు. 80-5-120-ఇబి-5-200-10/2 220 మరియు బోర్డు నిబంధనలప్రకారం చెందగల అలవెన్సులు వయోపరిమితి: 1959 యేప్రిల్ 1 వ తేది నాటికి 20 యేండ్లకు తక్కువ 30 యేండ్లకు మించియుండరాదు. ఎన్నికోబడిన అభ్యర్థులు 6 నెలల శిక్షణ ప్రొబేషన్‌లో వుండవలెను. ఖాయము చేసిన తరువాత వారు కాఫీ బోర్డు కాంట్రిబ్యూటరీ ప్రావిడెంటు ఫండుకు చందా చెల్లించవలసియుండును.

దరఖాస్తులు, అభ్యర్థుల స్వదస్తూరిలో వ్రాసి, క్రింది సంతకముదారునకు 31-8-1959 తేదీకి మించకుండా చేరేట్లు పంపవలెను. దరఖాస్తులలో వయస్సు, అర్హతలు, లింగము, ఆనుభవము, (వున్నయెడల) వగైరా పూర్తి వివరములతోను, యూనివర్సిటీలో పొందిన మార్కుల వివరములకు అటెస్టెడ్ కాపీలతోను పంపవలెను. ఉద్యోగములో నుండువారు తమ అధికారుల ద్వారా తమ దరఖాస్తులను పంపవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంతి ఖర్చులతో హాజరు కావలెను. సెక్రటరీ,

కాఫీ బోర్డు,

పోస్టుబాక్సు నెం. 2, బెంగుళూరు-9.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

పెండరు నోటీసు

కూపరం పెండింగు ఇంజనీరు, కక్షట్టిక్షక్ వర్కిల్ వైజాగ్-4 వారు యీ క్రింది రెండు పనులకు వరుసగా 4-9-59, 5-9-59 తేదీలలో మధ్యాహ్నం 12 గంటలకు కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేసిన టెండర్లు దాఖలు చేసికొనెదరు.

1. శ్రీకాకుళం జిల్లా, గరివిడి సబ్ స్టేషన్‌వద్దగల కంట్రోల్ హౌస్ బిల్డింగు మీద ఆర్కు, పిక్టిస్టాళ్ గది కట్టుటకు. స్పెసిఫికేషన్ నెం. జి.సి.సి. 79.

2. విశాఖపట్నం జిల్లా, సింహాచలం హైడ్రో సబ్-స్టేషన్‌వద్ద అదనపు నివాస గృహములు కట్టుట. స్పెసిఫికేషన్ నెం. జి.సి.సి. 80.

పైన తెలిపిన 1, 2 అయిటములకు ఆమ్మకము పన్నుతోకూడా, క్వాంటిటీస్ బిల్లు జతపర్చియున్ని టెండర్ పెట్టు 1 కి ఖరీదు వరుసగా రు. 7.14 న. పైసలు రు. 14.28 న. పైసలు.

నెం. జి సి.సి. 79, నెం. జి.సి.సి. 80 స్పెసిఫికేషనుల ప్రకారం దాఖలైన టెండర్లు వరుసగా 4-9-59 తేదీననూ 5-9-59 తేదీననూ మధ్యాహ్నం 1 గంటలకు అప్పటిలో హాజరు కావొచ్చు కాంట్రాక్టర్లు లేదా వారి అధికారము పొందిన ప్రతినిధులు యెదుట తెరవబడును.

టెండరు స్పెసిఫికేషనుల పెట్టకు కాపీలు యీ క్రింది సంతకందారు ఆఫీసులో 8-8-59 తేదీ నుండి లభించును. టెండరు ఫారములు కరీదు ప్రభుత్వ ఖజానాలలో చెలానూ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలో సెలవ "డిపాజిట్సు-అండ్ అడ్వాన్సెస్ పార్టు II డిపాజిట్సు నాట్ బేరింగ్ ఇంటరెస్ట్సు-సి అండర్ డిపాజిట్ అకౌంట్సు-డిపాజిట్ ఆఫ్ లోకల్ ఫండ్సు-స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు-వర్కింగ్ ఫండ్సు-III-అదర్ రెమిటెన్సెస్-రసీట్సు ఆన్ అకౌంట్ ఆఫ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు-కూపరం పెండింగ్ ఇంజనీరు-కన్‌స్ట్రక్షన్ వర్కిల్-వైజాగ్-4" అనే పేరుతో క్రింద చెల్లించవలెను.

డిపార్టుమెంటువారి ఫారములో దాఖలు చేయని టెండర్లున్నూ, నిర్ణయించిన తేదీనాడు లేక అంతకు ముందుగా గానీ దాఖలు చేయని టెండర్లున్నూ పరిగణింపబడవు. దాఖలైన యే టెండర్లనుగాని లేదా అన్ని టెండర్లనుగాని యెట్లు తెలుపకనే నిరాకరించుటకు, లేదా ఒక పని ఒకరికంటే యెక్కువమంది కంట్రాక్టర్లకు యిచ్చుటకు అధికారమును మాపారం చేసినట్లు ఇంజనీరు రిజర్వు చేసికొన్నారు.

(సం) నారాయణరావు,

కూపరం పెండింగు ఇంజనీరు,

విశాఖపట్నం-4.

(సం) CONSENGER

ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్ల మూసివేత

రిటు దరఖాస్తులపై వాదోపవాదాలు

మద్రాసు జూలై 31: ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు ప్రవేటు లిమిటెడ్ యజమానులు తిరుపున దాఖలయిన రిట్ దరఖాస్తులపై న్యా॥ పి. పి బాలకృష్ణయ్యర్ సమక్షంలో ఇవ్వాళ కూడా వాదోప వాదములు జరిగాయి.

అర్జీదార్ల తరపున న్యాయవాది నిన్నటి వాదమును కొనసాగిస్తూ ప్రతికి రగయితల చట్టంక్రింద సంస్థను మూసివేసినప్పుడు పెద్దకొలు తెము పరిహారముగ చెల్లించవలసి వున్నదనీ అంగుళవల యాజమానులకు కొంత తూసివేత అని అనరని చెప్పారు

"ఈ సందర్భంలో యాజమానులు 8 లక్షలకు పరిహారం చెల్లించవలసి వుంది. అంగుళవల అర్జీదార్లు మద్రాసులో తమ వ్యాపారమును యథార్థంగా పూర్తిగ మూసివేశారని చెప్పటానికి ఇది తొలి విన్నపిస్తున్నాడు. మూసివేసిన తరువాతి తీసుకొనవలసిన చర్యలన్నింటినీ యాజమానులు తీసుకున్నారు. ఇది మూసివేతకాదని ప్రభుత్వసమాధాన పత్రంలో ఎక్కడా చెప్పలేదు. కార్మిక వివాదాలలో రహస్యనివేదికలపై దర్యతీసుకొనటానికి వీలులేదు" అని సంబియార్ అన్నారు.

"లాకౌటు అంటేపని నిలుపదలనీ 'క్లోజర్' అంటే సంస్థ మూసివేతనీ కొందరు మూసివేతే లేదని కనుక ఇది లాకౌటా, క్లోజరా అనే విషయం కార్మిక న్యాయ స్థానంలో తేలవలసిన విషయం అని అన్నారు.

నిన్న హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ పి. వి. బాలకృష్ణ అయ్యర్ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ ప్రవేటు లిమిటెడ్ యజమానుల తరపున దాఖలయిన రిట్ దరఖాస్తులవిచారణను ప్రారంభించారు.

ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ యజమానులకు, కార్మికులకు మధ్య వచ్చిన తగాదాను పరిష్కారం నిమిత్తముంపంపుతూన్ను, కార్మికుల పక్షాన యజమానుల లాకౌటును నిషేధిస్తూన్ను ఏప్రిల్ 30 తేదీ జారీచేసిన పుత్తర్వులు రెంటినీ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ యజమానులు సవాలుచేశారు.

పమ్మెకు దారితీసిన సంఘటనలను ఉదహరించి అర్జీదార్ల తరపు న్యాయవాది శ్రీ యం. కె. సంబియార్ 1958 నవంబరులోనే అర్జీదార్లు మద్రాసులో తమ వ్యాపారమును బంద్ చేయదలచినట్లు నోటీసు ఇచ్చి వున్నారనీ అయితే అంతరంగికి కాకు మంత్రి పలహారనుపరించి ఉపసంహరించుకోవటం జరిగిందని చెప్పారు.

"ఈ సంవత్సరం ఏప్రిల్ లో అర్జీదార్లు 'ఆంధ్ర ప్రభ' విజయవాడ నుండి తీసుకొని రావాలని నిశ్చయించారు. అందుకుగాను 'ఆంధ్ర ప్రభ ప్రవేటు లిమిటెడ్' అనే ఒక కొత్త సంస్థ పెనీని ఏర్పాటుచేశారు. శ్రీ భగవాన్ దాస్ గోయంకా ఆ కంపెనీలో ఒక డైరెక్టరుగా వున్నారు. అర్జీదార్ల కంపెనీ తొలుతగా కొన్ని యంత్రాలను కూడా ఆ కొత్త సంస్థకు అమ్మివున్నారు." అని సంబియార్ చెప్పారు.

శ్రీ కుమారమంగళం ఉద్యోగుల తరపున న్యాయవాది ఈ లాకౌటు ఎంత వరకు సజావైనదో సాక్ష్యం తీసుకున్న తరువాత ట్రిబ్యునల్ ముందు తేలవలసి వుందన్నారు.

శ్రీ సంబియార్: "ఆంధ్ర ప్రభ పబ్లిషర్ కి ఈ మార్పులవలన వారి ఉద్యోగాలకు, ఉద్యోగ షరతులకు ఎల్లాంటి ప్రమాదం సంభవించదని యజమానులు హామీ ఇచ్చారు. విజయవాడ వెళ్లటం ఇష్టంలేనివారికి పరిహారం చెల్లిస్తామని చెప్పారు.

న్యాయమూర్తి, ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సువారి వర్కింగు జర్నలిస్టులు దాఖలుచేసిన సమాధానపత్రంలో ఈ మార్పు ఫలితముగా వేతన నిర్ణయాలనను సరించి తమకు రావలసింది పోతుందని చెప్పిన అంశాన్ని ప్రస్తావించి సమ్మెవరకు తీసుకొనివచ్చిన ఉద్యోగులకోర్కెలేమిటని అర్జీదారుని న్యాయవాదిని అడిగారు.

వారికోర్కెలు ఏమిటో చెప్పలేకుండా వున్నారని శ్రీ సంబియార్ అన్నారు. వేతనసంఘం సిఫార్సులు, వానినమరించి కంపెనీస్థాయి, పమ్మె, వ్యాపారం మూసివేతలగూర్చి విశదం చేసి కన్సీలియేషన్ అఫీసరు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో వ్యాపారం ఎత్తివేసినట్లు చెప్పారనీ, ఎక్కడా వారు లాకౌటుఅని అనలేదనీ సంబియార్ అన్నారు. ఆయన నివేదిక ఆధారంగా ప్రభుత్వం వ్యవహరించి వుండవలసిందన్నారు.

అడిషనల్ గవర్నమెంటు ప్లీడరు శ్రీ యం. యం. ఇస్మయిల్ ఆర్డినెన్సు లేబరు కమిషనరునుండి మరొకని వేదిక వచ్చిందనీ, దాని ఆధారంగా ప్రభుత్వం వ్యవహరించాలనీ చెప్పారు. తమకు అందిన వివిధ సమాచారాలనుబట్టి వ్యవహరించే అధికారం ప్రభుత్వానికి వుందన్నారు.

అర్జీదారునికి కన్సీలియేషన్ అఫీసరు ఉత్తరించినకలలనూ తీసుకుని అందిందనీ, అది సమర్పించవలసినదనీ దాని ఆధారంగా ప్రభుత్వం వ్యవహరించి వ్యవహరించి వ్యాజ్యము వేశారు. ప్రభుత్వం లాకౌటు అంటున్నారు. ప్రభుత్వం లాకౌటు అంటున్నది. ఈ పేచీని ఎల్లా పరిష్కరించవలెనో చూడవలసి వుంది.

"ఇది మూసివేతా, లాకౌటా" అనే విషయం కూడా తేల్చవలసిందిగా ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను కోరివుంటే వలసిందని శ్రీ సంబియార్ చెప్పారు.

లాకౌటా, మూసివేతో పరిశీలించే స్వేచ్ఛ కూడా ట్రిబ్యునల్‌కు వుందని ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఇస్మయిల్ తెలియజేశారు.

ఈ రెండు అంశాలను కూడా పరిశీలించవలసిందిగా కూడా నిర్దిష్టంగా ప్రభుత్వం ట్రిబ్యునల్‌కు సూచించి వుండవలసిందని శ్రీ సంబియార్ చెప్పారు.

"సంస్థను మూసివేసుకు నే అధికారం యజమానులకు పరిపూర్ణంగా వుంది. దీని సబబు, చేసబబులను పరామర్శచేసే అధికారం కార్మిక వివాదాల చట్టం క్రింద కార్మికులకు లేదు. చట్టరీత్యా వారికి రావలసిన పరిహారం మాత్రం అడిగే అవకాశం వుంది మే 1 వ తేదీన ఉద్యోగులకు ఇవ్వవలసిన మిత్తిం సుమారు 7 లక్షలను చెల్లిస్తున్నట్లు ఉద్యోగులకు తెలియజేస్తూ వున్నారు. మూసివేతగాని, వ్యాపారం మార్పులు గాని న్యాయస్థాన విచారణార్హమైన అంశాలు కావు. తమ సమస్యకు ప్రభుత్వం సంతరించిన ఉద్యోగులకు కావలసిన డబ్బు వారికి పోగా అంపిణట్లు చూడటమే" అని శ్రీ సంబియార్ కాకినాడా.

పౌర సమస్యల పరిష్కారం

కొత్తమేయర్ విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 2: తనను మేయరుగా ఎన్నుకొని నగర పౌరులకు సేవచేసే అవకాశం కల్పించినందుకు శ్రీ మహమ్మద్ షోయబ్ అలీఖాన్ కృతజ్ఞత తెలిపి సోదర సభ్యుల సహకారమును అర్థించారు.

పురపాలకుల సహకారంతో హైదరాబాద్ నగర పౌరుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తాను నా ఈ కృషితో కలుసుకున్నట్లు సహకరిస్తారని విశ్వాసం నాకు పూర్తిగావున్నది. అని శ్రీ షోయబ్ అలీఖాన్ అన్నారు.

కాంగ్రెసు సభ్యుని రాజీనామా

హైదరాబాద్ నువిసిపలు కార్పొరేషన్‌లో కాంగ్రెసు సభ్యుడు శ్రీ అహమ్మద్‌బిన్లా ఖాద్రీ తమ రాజీనామా మేయరుగారికి అందజేసినట్లు ప్రకటించారు.

వ్యక్తిగత కారణాలవలన సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చినట్లు శ్రీ ఖాద్రీ చెప్పారు. కార్పొరేషన్ పుట్టినప్పటినుండి శ్రీ ఖాద్రీ సభ్యులుగా వుంటున్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

హైదరాబాదు, ఆగస్టు 2: పార్లమెంటరీ ప్రతినిధివర్గంతో తూర్పు యూరప్ దేశాల పర్యటనకు బయిన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు పైద్య పరీక్షలు చేయించుకొనుటకు జూరిచ్ (స్విట్జర్లాండ్) వెళ్లారు. ఒక నెల అనంతరం తిరిగి రాగలరని తెలుస్తున్నది.

శాసనసభల దగ్గర సభల నిషేధం

హైదరాబాద్, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్ శాసనసభా భవనమునకు అరమైలు లోపున 8-వ తేదీ ఉదయం నుండి 8-వ తేదీ అర్ధరాత్రివరకు బిరుసరికి మించి కూడిన సభలు, ఊరేగింపులు సమావేశాలను నిషేధిస్తూ హైదరాబాదు పోలీసు కమిషనర్ ఉత్తర్వు జారీచేశారు.

గుంటూరులో గౌరవ మేజస్ట్రేట్ల నియామకం

గుంటూరు, జూలై 24: గుంటూరు ఫస్టుక్లాస్ మేజస్ట్రేట్ కోర్టులో ఈ దినము 14 నుండి గౌరవ మేజస్ట్రేట్లుగా నియమితులైనారు.

అన్యతుదు—శ్రీ సుద్ది వెంకటేశ్వర్లు; ఉపాధ్యాయుడు—శ్రీ వి. కోటయ్య. గౌరవ మేజస్ట్రేట్లు—శ్రీ యం తులసి చెట్టి, రామస్వామి చౌదరి, పరమారెడ్డి అంజనేయులు, వాయుడు, కె. ఎమ్. ఇబ్రహీమ్, ఎన్. కోటేశ్వరరావు, ఎమ్. జేమ్సు హెన్రీ, ఎమ్. నాగిరెడ్డి, కె. కె. ఎమ్. ఎ. రహీమాన్, వి. రామకోటి రెడ్డి, సి హెచ్. సోమయ్య, ఎమ్. నాగయ్య, శ్రీయుతులు మిన్నా పాయ్యాలీ, లలితా శేషమ్మగారలు.

చిత్తూరు జిల్లా ఆయుర్వేద మండలి

చిత్తూరు, జూలై 26: చిత్తూరుజిల్లా ఆయుర్వేద వైద్య మండలి సర్వ సభ్య సమావేశం పుత్తూరులో శ్రీ పి. రామచంద్రరాజా అధ్యక్షతన మొన్న జరిగింది. సుమారు పందమంది సభ్యులు వచ్చారు. ఆయుర్వేద గురుకులం ఏర్పాటు ఆయుర్వేద వైద్యుల సమోదు నిబంధనల వ్యవహారాలను ఆయుర్వేద బోర్డు సభ్యుడు శ్రీ వి. రామారావు వివరించారు. శ్రీ జి. రామచంద్రయ్య వందన సమర్పణ చేశారు.

వస్త్రాల ఇండెంట్ ఏజంట్లసంఘం

చీరాల, జూలై 27: వస్త్రాల ఇండెంట్ ఏజంట్ల సంఘ కార్యవర్గం ఇటీవల ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ బొగ్గవరపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి: శ్రీ నూకల సుబ్బారావు, కోశాధికారి: శ్రీ కోట శ్రీరాములు మూర్తి, సభ్యులు: శ్రీయుతులు పొట్టి వీరయ్య శ్రేష్ఠి, చుండూరి ఓబయ్య, ఊటుకూరి సాంబమూర్తి, పొట్టి సత్యనారాయణ.

బెల్లం పరిశ్రమ వృద్ధికి పరిశోధన

కాకినాడ అఖిలభారత సభలో మంత్రి భగవంతరావు సూచన

[స్వకీయ విలేఖరి]

కాకినాడ, ఆగస్టు 1: బెల్లం, పటిక బెల్లం ఉత్పత్తి, నిల్వ, క్రయవిక్రయ సౌకర్యాల విషయమై శ్రద్ధగా పరిశీలించేందుకు ప్రాంతీయ పరిశోధనా కేంద్రాలు నెలకొల్పడం చాలా అవసరమనీ, విదేశాలకు బెల్లం ఎగుమతివల్ల విదేశీ ద్రవ్యం సంపాదించటంతో బాటు చెరకు ఉత్పత్తిదారుకుకూడా మంచి ఆర్థాన ఉండగలదనీ, ఈ అవకాశాలు పరిశీలించేందుకు తూర్పు, పశ్చిమ, ఆసియా దేశాలకు ప్రతినిధివర్గాన్ని పంపించాలనీ ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామపరిశ్రమల మండలి అధ్యక్షులు, ఆంధ్రపరిశ్రమల మంత్రి అయిన శ్రీ అనగాని భగవంతరావు నిన్న అఖిలభారత బెల్లం, పటికబెల్లం ఉత్పత్తి దారుల మహాసభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

పురమందిరంలో ఈ మహాసభ జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కోట రామస్వామి స్వాగతమిస్తూ బెల్లంఉత్పత్తివిధానమంతా ఇంకా పాతిఫక్కీలో ఉండటం, ప్రభుత్వ సహాయం అంతగా లభించకపోవటం, విచారకరమన్నారు. పంచదారపాటికి తట్టుకుని ఈనాటికీ తమపరిశ్రమ నిలబడగలిగిందంటే దానిఆవశ్యకత, సామర్థ్యం ఎంతో తెలుస్తున్నదన్నారు. ఇంకా ఇలా చెప్పారు:

"ఆంధ్రలో ఈ ఇబ్బందులకుతోడు బెల్లం అమ్మకంపై పన్ను విధించారు. చెరకు ఉత్పత్తిదారుకు ఎరువులు చాలినంతగా ఇవ్వటంలేదు. చెరకుపంట పండించేవారు ఏడాదిపొడుగునా కార్మికులకు పని చూపగలరు. పైగా వాతావరణ మార్పులకు కూడా తట్టుకుని నిలబడగలరు."

"ఈ ఇబ్బందులు తీర్చలేకపోతే ఈ ముఖ్య జాతీయ పరిశ్రమ కుంటుపడుతుంది. ప్రస్తుతం చాలినన్ని చక్కెర మిల్లులులేవు. కనుక ఈ మిల్లు ప్రాంతాలకు చెరకునిశోట్ల మంజే చెరకుపంటను బెల్లం, పటిక బెల్లం ఉత్పత్తికి వినియోగించాలి. దీనివల్ల ఉత్పత్తి జాతకు నుంచి రాబడి వుంటుంది."

"సహకార పద్ధతిపై పటిక బెల్లం తయారీ కేంద్రాలు నెలకొల్పవచ్చు. ఇందుకు పరికరాలు ఇంకా కొన్నిటిని ఆయాపనులకు వినియోగించాలి పిట్టన్నిటికంటే ముంగు మేలురకం చెరకుపంటఉత్పత్తిముఖ్యం. విస్తరణ కేంద్రాలకు సంబంధించినంతవరకు ఈ విషయమై గట్టి కృషి జరగగలదని నేను హామీ నిస్తున్నాను."

"సుల్తాన్ క్రమట్టు భాలా మంచివని ఖాదీగ్రామ పరిశ్రమల మండలి నిర్ణయించి వాడకంలో పెట్టింది. వీటి నిర్మాణం రెండు మూడుచోట్ల జరిగితే మంచిదని నా అభిప్రాయం. ప్రస్తుతం వీటిని సహన్ భాండీలోనే తయారుచేస్తున్నారు. సాంకేతిక పరిశోధన కేంద్రీకృతంగానే జరగాలి. కొని క్రమర్ల ఉత్పత్తి వికేంద్రీకృతం గావాలి."

"శాస్త్రీయపద్ధతులపైకొలుములనిర్మాణం జరగాలి. ఇది కష్టమే అయినా అభివృద్ధి కేంద్రాలు ఈవిషయం చూడగలవు. బెల్లం మార్కెట్ సౌకర్యాలు, నిల్వచేయడం ఒకసమస్యే పటిక బెల్లం గురించి మార్కెట్ పరిశీలినిబట్టిఉంటుంది బెల్లం పరిశ్రమ ఉండేటట్లు గా ఉండాలి. గ్రామాలలో సెంట్రిఫ్యూగల్స్ ప్రవేశపెట్టటం వలన ఎంతో లాభం కలుగుతున్నట్లు ఆంధ్రా-మదరాసు శాస్త్రజ్ఞులలో నిర్ధారణయింది. కాని పిటి తయారు ఎక్కువగా జరగడంలేదు. అందుకనే చిన్నరకం పరిశ్రమలు ప్రారంభించాలి."

"బెల్లం, పటిక బెల్లం, పరిశ్రమలను సహకారపద్ధతిపై అభివృద్ధి పరచడం చాలాముఖ్యం. వ్యవసాయంమీదఆధారపడేవారిసంఖ్య ఎక్కువై పోయింది. వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమలుమాత్రం లేవు. సెంట్రిఫ్యూగల్స్ కొలములేకే సమిష్టిగా కొనాలి. వ్యక్తులకు సాధ్యంగాదు."

"రాష్ట్రస్థాయిలో క్రయవిక్రయాల నిమిత్తం ఎక్స్‌పోర్టు సంఘాలు స్థాపించాలి. ఇవి ఆధునిక పరికరాల తయారీకికూడా పూనుకోవాలి. ఈ ఎక్స్‌పోర్టు సంఘాల సమాఖ్య ఏర్పాటుగురించికూడా ఆలోచించాలి. ఇదంతా చాలాపరకు సహకారపద్ధతిన జరగడం మంచిది. పటిక బెల్లం ఉత్పత్తిదారులు ఈమధ్య పన్ను చెల్లించాల్సి వచ్చింది. కాని విద్యుచ్ఛక్తితో నడిచే సెంట్రిఫ్యూగల్స్ ఉపయోగించేవారుమాత్రమే ఈ పన్నుచెల్లించాలి. కాని ఈ పన్నులవల్లపటికబెల్లం పరిశ్రమ దెబ్బతినదని లోక్‌సభలో ప్రభుత్వం హామీఇచ్చివున్నది."

ఆర్థిక సహాయం అవసరం

అధ్యక్షత వహించిన శ్రీ భగవంతరావు ఇలా ప్రసంగించారు:

"బెల్లం, కలకండ పరిశ్రమలలో సాంకేతిక అభివృద్ధిని, పొదుపును, సాధించాలంటే ఏంచేయాలో తృతీయ ప్రణాళికకు ఈ సమావేశం తనసిఫార్సులుచేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో 176 పటిక బెల్లాలలో చెరకు పండిస్తున్నారు. ఇందులో 44 వేల చక్కెర ఫ్యాక్టరీల అవసరాలకు ప్రత్యేకించారు. 80 వేల ఎకరాల బెల్లం, కలకండ, అభివృద్ధి పథకం క్రిందకు తీసుకొచ్చారు. తరిమా లక్ష ఎకరాలసంగతి అలాగే వదలివేయటం జరిగింది. ద్వితీయ ప్రణాళికలో ఆంధ్రలో ఈ పథకం అమలుకు రు 80 లక్షలు కేటాయించారు. కాని రు 974 వేలు మాత్రమే ఖాదీమండలివారు ఇచ్చారు. ప్రస్తుత సంవత్సరానికి రు 6 లక్షలిస్తామని మాటపంపారు. కాని రు 368 వేలు ఇచ్చారు. ఇందుకు కారణం చెరకుపంట ప్రాంతంలో చాలాభాగం సమాజాభివృద్ధిశాఖ ఆధ్వర్యాన ఉండటమేనట! ఆర్థిక సహాయంమాదనే ఈ పరిశ్రమ అభివృద్ధి ఆధారపడిందన్న సంగతి విస్మరించరాదు."

"మేలురకం పరికరాలు చౌకధరలకు అందజేయటం ఒకసమస్యగా ఉన్నది. కేళవాళీ ఉత్పత్తిదారులను ప్రోత్సహిస్తే కొంతవరకు ఈ పరికరాల కొరత తీరవచ్చు."

"ఈ పరిశ్రమకు విద్యుచ్ఛక్తి సహాయం ఎంతో అవసరం. దానివల్ల నే అభివృద్ధి సాధ్యం. పైగా చాలామందికి ఉపాధి కల్పిస్తుంది. సెంట్రిఫ్యూగల్స్ వాడకానికి గాక ఉత్పత్తి అన్నిదశలలోనూ విద్యుచ్ఛక్తి అవసరం కలిగేలా చూడాలి. అందుకు ఈ సమావేశం సిఫార్సులు చేయాలి. ఎక్సయిజు సుంకం, చిన్నరకం పరిశ్రమల స్థాపన ద్వారా మిగులు చెరకుపంట వినియోగం గురించి మూడవ సలహా చేయాలని కోరుతున్నాను."

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, అ. భా. భా. గ్రా ప. మండలి అధ్యక్షులు (బొంబాయి), మహాసభకు శుభాకాంక్షలు పంపారు. అన్నిరాష్ట్రాలనుంచి ప్రతినిధులు వచ్చారు. బెల్లం, పటికబెల్లం తయారీకి సంబంధించిన ప్రదర్శన కూడా ఒకటి ఏర్పాటు చేశారు.

కృష్ణా, పశ్చిమగోదావరి మిషనరీ స్కూళ్ల ఉపాధ్యాయులు

హనుమాన్‌జంక్షన్, జూలై 28: నూజివీడు ప్రాంతంలోని గ్రాంటు పాఠశాలల గ్రాంటు త్వరగా పంపించవలసినదిగా ప్రభుత్వానికి కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాల మిషన్ హైస్కూలల ఉపాధ్యాయుల సంఘేమ సంఘం విజ్ఞప్తి చేసింది. జిల్లా ఉపాధ్యాయ సమస్యల అధ్యక్షులు శ్రీ వారాల సీతారామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. మిషన్ పాఠశాలల నిర్వహణకు వ్యాప్తి నగ చేసుకోవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. (స్వ. వి.)

జి. సి. ఐ. యం. విద్యార్థుల సమ్మె

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

మద్రాస్, ఆగస్టు 3: జి.సి.ఐ.యం. వైద్య విద్యార్థులు తమకోర్కెలను విచారించి పరిష్కరించడంగురించి అనుమతిగా ఆగస్టు 3 వ తేదీనుండి శాంతంగా సత్యాగ్రహం ప్రారంభించారు.

తమ ఈ సంకల్పమును జి.సి.ఐ యం. యూనియన్ కౌన్సిల్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆరోగ్య శాఖ మంత్రికి. ఆరోగ్యశాఖ కార్యదర్శికి, వైద్యశాఖల డైరెక్టరుకు జి.సి.ఐ.యం కళాశాలడీనుకు తెలియజేశారు.

ఎఫ్ సి ఐ.యం తిరగతి ఏర్పాటు చేయకూడదనీ, పోస్టుగ్రాడ్యుయేటు డిగ్రీవున్న వారిని డిపార్టుమెంటు అధిపతులుగా నియమించాలనీ, జి.సి.ఐ.యం లను యం. బి. బి యస్. వైద్యుతో సమానంగా చూడాలనీ పై అధికారులకు అందజేసిన విజ్ఞప్తి కోరారు.

జి. సి. ఐ. యం. కళాశాలను విశ్వవిద్యాలయంచేత గుర్తింపజేసి కండక్షన్ యం.బి.బి.యస్. డిగ్రీ పొందుటకుఅవకాశాలు కల్పించాలనీ, జి. సి. ఐ. యం. తిరగతిని రద్దుచేయాలనీ, యల్. జి. పి; యల్. టి. యం; టి. డి. డి; యల్. పి. డి స్టడీ పొందుటకు జి. సి. ఐ. యం. లకు అవకాశం ఇప్పించాలనికూడా కోరారు.

ఈ కళాశాలలో ఇతర రాష్ట్రాల నుండికూడా విద్యార్థులువచ్చి చదువుతున్నందున 1956 సం॥ పు ఇండియా గ్రేడెడ్ మెడిసిన్ ప్రాక్టీషనర్ల చట్టమును ఇతర రాష్ట్రాలలోకూడా అమలు జరగాలని అభ్యర్థించారు.

ఉపాధ్యాయుల జీతాలు

బట్వాడాలో ఎడతెగని ఆలస్యం

మధురై, ఆగస్టు 1: మద్రాసు రాష్ట్రంలో, ముఖ్యంగా మధురై పట్టణంలో ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న పంతుళ్లకు ఇంతవరకు జీతాలు బట్టలేదు.

ఈ జీతాలు పంపడంలో ఆలస్యం జరక్కుండా చూడాలని, మరి ఆర్థిక శాఖ వారు పంచేవిధానమును సూచనదిలి పెట్టాలని, ఉపాధ్యాయ సంఘం పాత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినప్పుడు.

పంతుళ్లజీతాలు మరి ఆర్థికశాఖ పంపితే, ఆ మనీఆర్డరు ఖర్చులను ప్రభుత్వంవారి జీతాల్లోంచి మినహాయిస్తున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్‌కు నియామకాలు

వాల్తేరు, జూలై 29: రిజిస్టరయిన పట్టభద్రుల నియోజకవర్గం నుంచి సెనెట్‌కు మనవ తెల్పిన అభ్యర్థులను నియమించినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు:

శ్రీయుతులు పి. వి. అవధాని, వై. బలరామమూర్తి, పి. జగదీశ్వరరావు, పి. రామజోగీశ్వరరావు, తోలేటి కనకరాజు, జి. శేషగిరరావు, యస్. యస్. కృష్ణజీ, మల్లవరపు వెంకటప్పారావు, జి. వి. కృష్ణయ్య, కె. యస్. ఆర్. కృష్ణయ్య, ఎన్. సి. కృష్ణయ్య, మరూరి పి. లీలావతి, డి. మధుసూదనశాస్త్రి, పిన్నమనేని నరసింహారావు, అడుసుమిల్లి జానాయరావు, టి. వి. పురుషోత్తమరావు, పి. రామచంద్రరావు, యస్. ఆర్. వై. రామకృష్ణప్రసాద్, కె. యస్. రామకృష్ణరావు, నీలం రంగనాథం, కంచర్ల పర్వేశ్వరశాస్త్రి, పెద్దాడి సీతాపతిరావు, యం. సుబ్బారావు, పి. వి. సుబ్బారావు, కె. సూర్యనారాయణరావు, కె. వెంకటభాస్కర్ రామయ్య, పక్కలంక శ్రీవెంకటేశ్వర.

విద్యార్థుల పార్లమెంటుకు శాసన సభ్యునిచే ప్రారంభోత్సవం

ముంగండ, జూలై 24: అంబాజీపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పార్లమెంటుకు శాసన సభ్యుడు శ్రీ మంతెన వెంకటసూర్య సుబ్బరాజు ప్రారంభోత్సవం చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ధిమిడిపాటి యజ్ఞేశ్వర సోమయాజులు ప్రారంభోత్సవం చేశారు. సభికులు శ్రీ నమద

తిరుచూర్‌లో కొట్లాటలు

ఒకవ్యక్తి మరణం

తిరుచూర్, ఆగస్టు 1: కేరళలో రాష్ట్రపతిపాలన ఏర్పాటు చేయాలంటే తిరుచూరి జిల్లాలో అనుకూల, ప్రతికూల ప్రదర్శనలు జరిగాయి. కమ్యూనిస్టులకు, కమ్యూనిస్టేతరుల మధ్య అనేక కొట్లాటలు కూడా జరిగాయి. దీనిఫలితంగా ఒకవ్యక్తి మరణించాడు; అనేకమంది గాయపడ్డారు.

ఇక్కడకు ఇరవై మైళ్ళదూరంలో ఉన్న కిజకరుచేరిలో విమోచన సమరసమితి పానుభూతిపరులు, కమ్యూనిస్టులకు మధ్య జరిగిన కొట్లాటలో ఒకవ్యక్తి దహనమయాడు; 14 మందికి గాయాలు తగిలాయి. వీరిలో చాలామంది కమ్యూనిస్టేతరులే అని తెలుస్తోంది. పోలీసులు పేరాలనుపయోగించి, దర్యాప్తు చేస్తున్నారు.

యువజనకాంగ్రెస్ కార్యకర్త శ్రీ పోయిలున్నిపై కొంతమంది గుంపులుగా పడి కొట్టడంవల్ల అయనను ఆసుపత్రిలో చేర్చారని మన్నన్‌కులంనుండి సమాచారం అందింది. ఇదేవిధంగా ఇతర చోట్లకూడా కొట్లాటలు జరిగాయి.

తిరుచూరి వాణిజ్యమండలి ఆగిరాసుపారం నగరంలోని దుకాణాలన్నిటినీ నేడు మూసివేశారు.

కమ్యూనిస్టుల వద్ద ఆయుధాలు లభ్యం

ఫానికి భక్తునికి చెందిన ఒకబీడును నేడు పోలీసులు స్వాధీనం చేసికొన్నారు. బీడ్‌లోని ఏడుగురిని కూడా అరెస్టుచేశారు. వీరివద్ద ఆయుధాలు దొరికాయి. ఈ ఏడుగురూ కమ్యూనిస్టులని తెలిసింది. వీరిని జామీనుపై విడుదలచేశారు.

పూలూరి మండలకాంగ్రెస్ ఉపాధ్యక్షునికి, ఒక ప్రజాసోషలిస్టు కార్యకర్తకు కత్తిపోట్లు తగిలాయని కోయిలాకొండి వార్త.

రాష్ట్రపతిపాలన ఏర్పాటు అయిన అనంతరంకూడా కమ్యూనిస్టులు దుండగాలకు పాల్పడడం విచారకరమనీ, ఈ చర్యలన్నీ ఒక పద్ధతిప్రకారం సాగుతున్నట్లు కనుపిస్తోందనీ కేరళప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ముత్తుస్వామి ప్రకటించారు. తిరువేండ్రం జిల్లాలో ఒక కాంగ్రెస్‌వాదిని, ఒక పి. యస్. పి. కార్యకర్తను, ఒక విద్యార్థిని కమ్యూనిస్టులు కత్తితో పొడిచారని అయన అన్నారు.

అధ్యాపకులు

క్రొత్త జీతాల స్కేళ్లు అమలుకు 5 లక్షలు

త్రివేండ్రం, ఆగస్టు 1: గ్రాంట్ల సంఘం ఆమోదించిన ప్రయివేటు కళాశాలల అధ్యాపకులకు గత ఆరేళ్ల సంవత్సరం నుంచి లెక్కకట్టి మూడేళ్ళపాటు క్రొత్త జీతాల స్కేళ్లు అమలు పరచడానికి రు. 5 లక్షలు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. అయితే యీ గ్రాంటు ద్వితీయ ప్రణాళికా కాలం తరువాత ఇవ్వగలరు.

కేంద్రం చర్య

అమెరికా, బిషప్

పత్రికల వ్యాఖ్యానం

న్యూయార్క్, ఆగస్టు 1 కేరళలో కేంద్రం తీసుకున్న చర్య సమర్థనీయమైనదేనని అమెరికా, బ్రిటిష్ పత్రికలు వ్యాఖ్యానించాయి.

రాష్ట్రపతి ప్రకటనను నేడు అమెరికా పత్రికలన్నీ మొదటిపుటలో ప్రచురించాయి. కొన్ని పత్రికలు సంపాదకీయాలుకూడా వ్రాశాయి.

ఇక్కడి అధికారులు, అవధికారులు కూడా భారతప్రభుత్వ చర్యను సమర్థిస్తున్నారు. కమ్యూనిస్టులతో సహజీవనం మండే దూరంకావడానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తీసికొన్న మరో చర్యగా ఢిల్లీలోనికొంతమంది భావించవచ్చునని ఒక అమెరికా వార్తాసంస్థ తెలిపింది. ఈ వారాలలో కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్‌ను "కేరళ కృష్చేవ్"గా అభివర్ణించారు.

'న్యూయార్క్ టైమ్స్' పత్రిక ఈ విధంగా సంపాదకీయం వ్రాసింది: "కేరళలో రక్తపాతం, కల్లోలం ఏర్పడిన కొంతకాలం అనంతరం భారత ప్రభుత్వం నిర్ణయం తీసికొంది. భారత రాజ్యాంగం ప్రకారం ఈ చర్య తీసికొనడం సమంజసమే అనిపిస్తుంది. ప్రజాస్వామ్య విధానంలో వ్యవహరించని రాష్ట్రప్రభుత్వాన్ని రద్దుచేసి, తత్ఫలితంగా ఆ రాష్ట్రపాలనను స్వాధీనం చేసికొనే అధికారం రాజ్యాంగం ప్రకారం కేంద్రానికి ఉంది. తన ప్రభుత్వం నియతృత్వంగా వ్యవహరిస్తోందన్న విమర్శను ఎగరగొట్టవలసి వస్తుందని శ్రీ నెహ్రూ కేరళలో జోక్యం చేసికొనడానికి ఎంతో సంకోచించారు. కాని అలా సందేహించవలసిన పనిలేదు. కేరళలో స్వేచ్ఛా ఎన్నికలు జరిపి, దానిద్వారా ఏర్పడే ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించేందుకు కేంద్రం ఈ చర్య తీసుకుంది. కమ్యూనిస్టు ప్రభుత్వం విద్యాధికారాన్ని తమ పార్టీ ప్రయోజనాలకు వినియోగించుకోవాలని ప్రయత్నించింది. కొత్త ఎన్నికలు జరగాలన్న ఆందోళన ప్రారంభమైంది. కానిఇందుకు

'ఎన్నికలకు సిద్ధపడాలి'

కేరళ కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

తిరువనంతపురం, ఆగస్టు 1: ఎన్నికలకు సిద్ధపడి 'కేంద్రప్రభుత్వం తీసుకున్న ప్రజాస్వామిక వ్యతిరేక చర్యకు' సముచిత సమాధానం ఇవ్వడమే కమ్యూనిస్టుపార్టీ ఇప్పటి ప్రధాన కర్తవ్యమని నేటి సాయంకాలం ఇక్కడ బహిరంగ సభలో కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎన్. గోవిందన్ నాయర్ చెప్పారు. కాపనసభలోనూ దార్శనికత ప్రత్యక్ష దర్శనద్వారానూ, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించడానికి కేరళ ప్రతిపక్షాలూ, విమోచన సమర సమితీ చేసిన యత్నాలు విఫలమైన తరువాతి వారి కోరికపై కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేసిందని శ్రీ నాయర్ ఆరోపించారు. ఇంకా ఇట్లా అన్నారు: "వచ్చే ఎన్నికలలో ఇప్పటికంటే మెజారిటీ బలంతో కమ్యూనిస్టు పార్టీ గెలుపొందుతుంది. శ్రీ నంబూద్రిపాడ్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని నా నమ్మకం."

సభకుముందు శ్రీ నంబూద్రిపాడ్, వదపీనుంచి నైదోలుగుతున్న ఇంకా కొంతమంది మంత్రుల నాయకత్వాన ఊరేగింపు జరిగినది.

సభలో శ్రీ గోవిందన్ నాయర్ ఇంకా ఇట్లా చెప్పారు: "మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడంతో కేరళ నాటకంలో మొదటిఅంకం నిన్నటితో పూర్తి అయినది; ఇక ఎన్నికలు రెండవ అంకం. ప్రజలు ప్రశాంతంగా, కట్టుబాట్లతో వ్యవహరిస్తూ, కమ్యూనిస్టు ప్రభుత్వం అమలుజరిపిన అభివృద్ధికర మైన చర్యలు వెనకపడిపోకుండా మెలకువతో వ్యవహరిస్తుండాలి."

విజయగూడెంలో కమ్యూనిస్టులపై అఘాయిత్యాలు జరిగినవని శ్రీ నాయర్ ఆరోపించారు. "పరిస్థితులను ఈ విధంగా పరిష్కరించాలని అనుకుంటున్నారా? లేక బోట్లద్వారా పరిష్కరించదలచుకుంటున్నారా? అనే ప్రశ్నకు ప్రధాని శ్రీ నెహ్రూతో సహా కాంగ్రెసు నాయకులు స్పష్టంగా సమాధానం చెప్పాలి. దేనికైనా మేము సిద్ధమే" అనికూడా శ్రీ గోవిందన్ నాయర్ చెప్పారు.

కాపనసభలో బలాన్ని కోల్పోకుండానే మంత్రివర్గం వైదొలగినందుకు గర్వపడుతున్నామని శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాడ్ అన్నారు. రాష్ట్రంలో ఇదివరకటి ప్రభుత్వాల మాదిరికాక ఈ 28 నెలల్లోనూ సుస్థిర ప్రభుత్వంగా కమ్యూనిస్టు ప్రభుత్వం నిరూపించుకొన్నదన్నారు. ఈ 28 నెలల్లో కూ బిక్యితి ఇంకా ఎక్కువైనదనికూడా చెప్పారు. నిన్న మొన్నటిదాకా మంత్రులుగా పనిచేసిన శ్రీయుతులు సి. అచ్యుతమీనన్, టి. ఎ. మజీద్, శ్రీమతి కె. ఆగి. గౌరి, శ్రీ పి. కె. చాతన్‌కూడా సభలో ప్రసంగించారు.

హైదరాబాదులో సిరి సభ

హైదరాబాదు, ఆగస్టు 1. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నేటి సాయంకాలం జరిగిన బహిరంగసభలో కేరళలో రాష్ట్రపతి పరిపాలనను అమలు జరపినందుకు నిరసన తెలియజేశారు ప్రజాస్వామికానికి ఇది దెబ్బ అనీ, దీనిని నివారించకపోతే పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ఎసుగువచ్చేలా నీతులు ఏర్పడే ప్రమాదం ఉన్నదనీ తీర్మానంలో నివారించారు. రాష్ట్రాల స్వయం పరిపాలనాధికారానికి ఇది దెబ్బ అనికూడా ఆరోపించారు.

కాపన పరిషత్తులో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ముకుమ్ మొహిద్దీన్ సభకు అధ్యక్షత వహించారు

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకరైన బసవ పున్నయ్య, శ్రీయుతులు సజ్జాద్ జహీర్, జయసూర్య, వావిలాల గోపాల కృష్ణయ్యగారలు కూడా ప్రసంగించారు.

కమ్యూనిస్టులు అంగీకరించకుండా, పోలీసుల బలంతో అధికారాన్ని అంటిపెట్టుకుని ఉన్నారు దీనితో వారికి ప్రజలలో సలుకుబడ లేదని స్పష్టమైంది. ఈ పరిస్థితిలో కేంద్రం జోక్యం చేసింది ఇది నియంతృత్వ విధానం కాదు, ప్రజాస్వామ్య సంప్రదాయమే."

లండన్‌లోని స్వతంత్ర పత్రిక "టైమ్స్", కన్సర్వేటివ్ పత్రిక "డైలీ టెలిగ్రాఫ్" కేరళలో కేంద్రజోక్యంపై వ్యాఖ్యానించాయి. కేరళలో రాష్ట్రపరిపాలనను ఏర్పాటుచేసి తీవలసిన పరిస్థితి ఏర్పడింది, ప్రతిపక్షాల వంలో ఎమ్మెల్యేలు నిజం ఉన్నా ఈ చర్య సమర్థనీయమైనదనీ 'టైమ్స్' వ్రాసింది.

"తమ ప్రజాస్వామ్య విరుద్ధచర్యకు ఆ పార్టీ తగిన శిక్ష అనుభవించాలని భావాన్ని ప్రజలలో కలుగచేయడం లోనూ, ఇతర రాష్ట్రాలమీద ప్రదర్శనలు ఏర్పాటుచేయడంలోనూ కమ్యూనిస్టులు సఫలులైతే, కేంద్ర ప్రభుత్వానికీ, భారత రాజ్యాంగానికీకూడా ఇక్కట్లు ఏర్పడుతాయి. కాని అలాంటి పరిస్థితి ఎగురగొట్టబడ్డ కేరళలో, క్రొత్త ఎన్నికలు జరుపడంవల్ల పరిస్థితి ఇక్కట్లకు దారితీస్తే కేంద్రంలో శ్రీ నెహ్రూ సమర్థించి మైనారిటీ ప్రభుత్వాన్ని తీసుకువస్తారు." అని డైలీ టెలిగ్రాఫ్ పేర్కొన్నది.



పశ్చిమగోదావరిజిల్లాలో వరదల దృశ్యం: పండుమారు అక్విడక్టువద్ద ఎర్రకాలువ నీటిమట్టం బాగా పెరిగింది. ప్రక్కన పున్నది ఏలూరు కాలువ.



తాడేపల్లిగూడెంతాలూకా కోనాలగ్రామంలో అనేక గుడిసెలు జలమయమైపోయినవి.

భీమవరం వరదదెబ్బ

రెవిన్యూబోర్డు సభ్యుని తనిఖీ

భీమవరం, ఆగస్టు 1: రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎమ్. టి. రాజు నేటి ఉదయం ఇక్కడికి వచ్చి ఇటీవల వరదవల్ల నష్టపడిన తాడేపల్లి, చేతిపూడి తదితర గ్రామాలను చూచారు.

భీమవరం పురపాలకసంఘ కమిషనరు శ్రీ సుబ్బరాజు, తహసిల్దారు శ్రీ ఎస్. వీరరాజు, డెప్యూటీ తహసిల్దారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కలెక్టరు, సబ్ కలెక్టరు యనమగుర్రు మరుగుకాలవకు తూర్పువైపున పడిన గండిని శ్రీ రాజుకు చూపించారు.

ఎగువులను వంట నేపట్లయి చేయించి, శిస్తు మినహాయింపు నొకార్యంగిచ్చి, గింజవంట వయ్యాడానికి అనుమతి ఇప్పించాలనినగాలతేడు, చేతిపూడి తదితర గ్రామాల రైతులు రెవెన్యూబోర్డు సభ్యునికి విజ్ఞప్తి చేశారు. ఇటు వంటి వరద్రపమాదం ఇక ముందెన్నడూ రాకుండా యనమగుర్రు మరుగు కాలవకట్టలను పటిష్ఠం చేయించవలసినదిగా కూడా రైతులు విజ్ఞప్తి చేశారు. వీలవు నహాయమంతా చేయిస్తానని ఈనెల 4వ తేదీన ధవళేశ్వరంలో జరిగే ఎగువ వేశంలో వరదల సమస్యను పరిశీలిస్తారని శ్రీ ఎమ్. టి. రాజు చెప్పారు.

వరదవల్ల ఎంత నష్టం జరిగినదనే అంశంపై పురపాలకసంఘకమిషనరూ, కలెక్టరూ, సబ్ కలెక్టరూ రెవెన్యూబోర్డు సభ్యుడు సమాలోచనలు జరిపారు.

ఎర్రకాలవ వరదవల్ల కొల్లూరు తాలూకాలో త్యాజంపూడి, సింగరాయపాలెం, కపిలిపాలెం గ్రామాలవద్దా, తిణుకు తాలూకాలో గవ్వ, తిరుమతిపుర్రం, కొమ్మర్రపరి పేడు గ్రామాల వద్దా గండ్లుపడినవని రెవెన్యూడివిజనల్ ఆఫీసరు శ్రీ కె. దామోదర రెడ్డి చెప్పారు. కొల్లూరు తాలూకాలో సుమారు 12,000 ఎకరాలూ, తిణుకు తాలూకాలో 6,895 ఎకరాలూ నీటిలో మునిగినవనీ, కలెక్టరు ఉత్తర్వుల ప్రకారం మరమ్మతుపనులు జరుగుతున్నవనీ చెప్పారు. కష్టపడిన వారికి విశ్రాంతి, ఇండ్లు కట్టుకునేందుకు సరంజామా సప్లయి చేస్తున్నామన్నారు.

యనమగుర్రు మరుగుకాలవ పరిస్థితిని కాపనసభ్యుడు శ్రీ ఎన్. సంకట్రావు మయ్య, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణం వివరించారు.

గోదావరికి వరదవస్తున్నదని ఇక్కడికి వార్తలు వస్తున్నవి.

రెవెన్యూ మంత్రి పరిశీలన

జిల్లా కలెక్టరు శ్రీ దిలీప్‌కుమార్, కాపనసభ్యులు శ్రీయుతులు ఎ. బాపినీడు, సి. హెచ్. వి. పి. మూర్తిరాజు గారలు వెంటరాగా రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి జూలై 30 వ తేదీన ఇక్కడికి వచ్చారు. యనమగుర్రు మరుగుకాలవకు గండిపడిన ప్రాంతానికి వారిని పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ కె. నాగభూషణం, కమిషనరు శ్రీ సుబ్బరాజు తీసుకువెళ్ళి చూపించారు.

ఆ తరువాత తాడేగ, చేతిపూడి, తుంబాగు మొదలైన గ్రామాలకు మంత్రివెళ్ళి వరదవల్ల ఆయా గ్రామాలలో జరిగిన నష్టం వివరాలు తెలుసుకున్నారు. మంత్రికి రైతులు విజ్ఞప్తులు సమర్పించారు. (స్వ. వి.)

బి. డోలులో 750 ఇళ్ల ఓయ్యం ధ్వంసం

తాడేపల్లిగూడెం, జూలై 30 వరద సమస్యలవల్ల మరికొన్ని తేలుస్తున్నవి. భీమడోలులో గడ 30 వేలు విలువగల 750 ఇళ్ల బియ్యం స్వాహా అయినాయి. పూళ్ళలో బియ్యపు మిల్లులు దెబ్బతినాయి

అనేక గ్రామాలు చూసిరావాలనుకున్న మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి తన కార్యక్రమం రద్దు చేసుకున్నారు. ఆ గ్రామాలు సురక్షితంగా చేరుకునే వీలులేనందున ఈ నిర్ణయం చేశారు. ఎగువ ప్రాంతంలో 150 చెరువులకు గండు పడ్డాయి ఆ గ్రామాల ప్రజలకు జిల్లా కలెక్టరు శ్రీ గిల్ ఖుర్రాం ధైర్యం చెప్పారు అంచనాలు, మంజూరులు కోసం ఆగకుండా మంగు అగండ్లు పూడ్చి పరాయిగా సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

పూళ్ళు, మల్కిమహమ్మద్ పురం, గ్రామాలలో జరిగిన భీభత్సం గురించి మంత్రికి శ్రీ పట్టి బంగారయ్య, వి. ఆర్. సారథి, కర్ణనీడి కృష్ణమూర్తి, వి. నారాయణ అప్పారావు పుష్పాల రామమూర్తిగారలు వివరించారు. స్వ. వి.

గండ్లు కట్టనచోట సిమెంటుగట్టాల అమర్పు

తాడేపల్లిగూడెం, జూలై 29:— వరదదెబ్బతిన్న ప్రాంతాలలో అధికారులు పర్యటించి మరికొన్ని వివరాలు తెలిసుకున్నారు.

పెంటపాడు బి. డి. ఒ శ్రీ టి. ప్రహ్లాదరావు బి. కొండెపాడు, మీనవిల్లూరు, కోగుమిల్లిలో పర్యటించారు. బి. కొండెపాడులో 25 ఇండ్లు దెబ్బతిన్నాయి 650 ఎకరాలు సాగయిన భూమి జూలై 24 నుంచి నీటమునిగివున్నది. దువ్వపద్మ వెంకట్రావుకాలువకు గండిపడింది.

ధవళేశ్వరం సూపరింటెండింగు ఇంజనీరు ఎర్రకాల్వ ముంపు ప్రాంతాలు చూశారు. అత్యావసరంగా చేయాల్సిన పనులను గురించి అనేకశాలిచ్చారు.

తహశీల్దారు శ్రీ డి. రామానుజనూరి, డిప్యూటీ తహశీల్దారు శ్రీ యన్. కోటేశ్వరరావు, కొన్ని గ్రామాలు చూసివచ్చారు. సుమారు 25 గ్రామాలలో 16600 ఎకరాలు సాగయిన భూమి నీటమునిగిందని ఈ తాలూకాలో 1619 ఇండ్లు దెబ్బతిన్నవని, ఇదంతా ఎర్రకాల్వ ఛిధిత్సే మేనని వీరు చెప్పారు.

జిల్లా రైతుసంఘ ఎయుక్త కార్యదర్శి శ్రీ ఇంగుపూరి సుబ్బరాజు జిల్లాలో 50 వ మై. ప్రాంతం ఎర్రకాల్వ, తమ్మలేరులు వరదల వల్లనూ, ఎగువ ప్రాంతాలలో చెరువులకు పడిన గండ్ల వల్లనూ దెబ్బతిన్నట్లు తెలియవచ్చాడు.

మొయ్యేరు ఉప్పాదళ్ళపాలెం మ్యాగ్రామస్థులు గండ్లుకొట్టనచోట్ల అధికారులు సిమెంటు గట్టాలు అమర్చారు. రెండు రోజుల్లో బస్సులు తిరగడం ప్రారంభించాలి. (స్వ. వి.)

సహకారవ్యవసాయం ప్రయోజనాలు

శ్రీ శ్రీ మన్నారాయణ వివరణ

గాంధీగ్రామ్ (మదురజిల్లా) జూలై 31: సహకార వ్యవసాయంవల్ల అనేక ప్రయోజనాలు చేకూరగలవని ఒకపారి సహకార క్షేత్రంలో చేరిన రైతు బయటకు రావడానికి వీలు ఉండదని అనుకోవటం పొరపాటనీ ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీ మన్నారాయణ ఈవేళ ఇక్కడ సహకారశిక్షణ శిబిర విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

శిబిరాన్ని వింధ్యప్రదేశ్ మాజీగవర్నరు శ్రీ కె. సంతానం నిర్వహించారు.

శ్రీ శ్రీ మన్నారాయణ తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు: "రైతులు ఒకసారి సహకార వ్యవసాయ క్షేత్రంలో చేరినతరువాత కొంతకాలంపాటు దాని నుంచి తొలగలేక పరితపించాలి. ఆతరువాత దానిలో ఉన్నందువల్ల తమకుఏమీ ప్రయోజనం లేదని భావించినట్లయితే వారు విడిపోవచ్చు. అయితే అలాంటి సందర్భాలలో ముందుగా తెలియజేసి, సహకార సంస్థకు ఇవ్వతేలివసొమ్ము అంతా చెల్లించవలసి ఉంటుంది. అప్పుడు వారికి హరిజనులకు గాని, అంగుకు సమానమైన విలువగల భూమిగాని తిరిగి అప్పగిస్తారు."

"సహకార వ్యవసాయానికి సమిష్టి వ్యవసాయానికి చాలా తేడా ఉంది. మొదటిపద్ధతి వ్యవసాయంలో నిర్బంధం ఏమీ ఉండదు. రెండవపద్ధతివ్యవసాయం నిర్బంధంగా సాగుతుంది. మనదేశంలో ఏర్పాటుకావస్తున్న సహకారవ్యవసాయ క్షేత్రాలకింద 50 ఎకరాలనుంచీ, 200 ఎకరాల వరకు వైశాల్యంగల భూమి ఉంటుంది. రిప్యా సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకింద 50 వేల ఎకరాల భూమి కూడా ఉన్నది అక్కడ వ్యవసాయం యంత్రాల వినియోగంతో జరుగుతుంది. మన దేశంలోని సహకార వ్యవసాయ క్షేత్రాలలో సాంప్రదాయిక వ్యవసాయం జరుగుతుంది."

సహకార వ్యవసాయంవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ శ్రీమన్నారాయణ ఇలా చెప్పారు. "ఈ కార్యక్రమంద్వారా మనుష్య సంపదను, జంతు సంపదను సక్రమంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. వ్యవసాయంలో అభివృద్ధికరమైన మార్పులు తీసుకురావడానికి పెట్టుబడిని సమకూర్చుకునే వీలు ఉంటుంది. గ్రామాలలో విద్యావంతులైన యువకులకు పనులు లభించి, పట్టణాలకు తరలిపోవలసిన అవసరంతగ్గుతుంది. వ్యవసాయ పరిశ్రమకు అనుబంధంగా అనేక గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పవచ్చు. మన్యవర్తులు లాభాలు చేసుకోకుండా పండినపంటను సహకార మార్కెటింగ్ సంస్థల ద్వారా అమ్మే అవకాశం కలుగుతుంది."

"అనేకంలో సహకార వ్యవసాయం ఫలప్రదం కావడం సాంఘిక రాజకీయ కార్యక్రమాల సమర్థితమైన, నిజాయతీమీద ఆధారపడి ఉంటుంది."

అశోక చక్రాలు

పదిమందికి బహూకృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 1: తమ విధిశాస్త్రాల నిర్వహణలో ప్రదర్శించిన శౌర్య సాహసాలకు పరిగణగా భారతీసాయుధ దళాలకు చెందిన ఎనిమిది మందికీ, ఇద్దరు విశేష గార్డులకూ పది కీర్తి అశోకచక్రాలను బహూకరించడానికి రాష్ట్రపతి ఆమోదించారు.

భారత సాయుధ దళాలకు చెందిన ముగ్గురు అధికారులకు, ఒక యూనిఫామ్ కమిషను అధికారికి, నల్గురు యితర సిబ్బందికి అశోక చక్రాలు లభిస్తాయి. కెప్టెన్ డి. కె. కృష్ణ అయ్యంగార్, సాహబ్‌లాల్ సింగ్, రిపులమన్ మాధవ సింగ్ నెగీ (కీ. శే) లకు ద్వితీయ పురస్కారం అశోకచక్రాలను, రెండవ లెఫ్టినెంటు ఆర్. నరసింహన్, హవల్దార్ దౌలత్‌రామ్, లాన్స్ నాయక్ పేణుగోపాల్‌లకు తృతీయపురస్కారం అశోక చక్రాలను బహూకరిస్తారు

తిలక్ వర్ధంతి ఊరేగింపులు

బొంబాయి, ఆగస్టు 1: లోకమాన్య బాల గంగాధరతిలక్ వర్ధంతి సందర్భంలో నిర్వాంలో నేడు మహారాష్ట్ర పరిషత్ ప్రాంతీయ కాంగ్రెసు పక్షాలుగా ఊరేగింపులు జరిపాయి. నేడు సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. కాంగ్రెసు ఊరేగింపుకు శ్రీ కె. కె. పాటీల్ నాయకత్వం వహించారు. తిలక్ శిలా ప్రతిమకు పూలమాలలు వేశారు.

సన్నకారు జనానికి "జనతా హోటల్"

కేంద్రప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఢిల్లీప్రజల్లో సన్నకారు జనం సౌకర్యంకోసం "జనతా హోటల్" నిర్మించడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించుకుంది.

న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీకిమధ్య ఒక మంచిస్థలాన్ని చూచి అక్కడ దీన్ని నిర్మిస్తారు. ఒకేసారి 500 మందికి వసతులు కల్పించే పద్ధతిని ఈ నిర్మాణం సాగుతుంది. జనతా రెస్టారెంటు అంటూ ఒకగుర్తింపు ఇందులో ఉంటుంది. ఇంగులో తక్కువధరలకు ఆహారాదికాలు లభ్యం అయ్యేట్లు చేస్తారు.

దేశంలో పాహుళ్ళకోసం, విదేశీ యాత్రికులకోసం, ఉన్నతోద్యోగులకోసం అశోక హోటలు, జనపథహోటలు ఇప్పుడు రాజధానిలో పనిచేస్తున్నాయి.

భారతీయుని కాల్చివేత

పాకిస్థానీ దుండగం

కలకత్తా, ఆగస్టు 1 పరిహద్దు గ్రామమైన పశ్చిమ దినాజ్‌పూర్‌లో ఒక పాకిస్థాన్ కానిస్టేబుల్ గత నెల 28 వ తేదీ కొంతమందితో ప్రవేశించి కిషోమోహన్ ప్రమాణిక్ అనే భారతీయుడిని కాల్చి దంపి పారిపోయాడు.

దక్షిణ రైల్వే నోటీసు

ప్రయాణీకుల రైళ్ళలో ఆలారం గొలుసులు గురించినియోగపడుచున్నందుకు గాను పలుమార్లు మార్గమధ్యములో ఆగిపోవుటను, యిక మీద జరుగకుండా చేసేందుకై దక్షిణరైల్వేవారిచే, యితర ప్రయాణీకుల సౌకర్యార్థం, రైళ్లలో యిట్టి ఆలారం గొలుసులు లేకుండుటకు మరొక మూడు నెలల కాలము, 30-9-59 వరకు యీ క్రింది పెట్టెలలో తాత్కాలికంగా పొడిగింపబడినది.

విజయవాడ డివిజన్

(మోటర్ గేజ్)

నెం.	262	261	దొనకొండ-మచిలీపట్నం	పాసింజరు
నెం.	1029	4084	గుడివాడ-నరసరావుపేట	,,
నెం.	1083	1080	మచిలీపట్నం-నరసరావుపేట	,,
నెం.	265	266	మచిలీపట్నం-మాచెర్ల	,,
నెం.	1048	1044	మచిలీపట్నం-పత్తేపల్లి	,,
నెం.	1047	1048	గుంటూరు-దొనకొండ	,,
నెం.	1128	1129	మాచెర్ల-గుంటూరు	,,
నెం.	225	226	మచిలీపట్నం-ద్రోణాచలం (దొనకొండ, మచిలీపట్నం మధ్య)	,,
నెం.	221	222	హుబ్లి-మచిలీపట్నం (దొనకొండ మచిలీపట్నం మధ్య)	,,
నెం.	1045	1046	మచిలీపట్నం-నర్సరావుపేట	ఎక్స్‌ప్రెస్/పాసింజరు

మద్రాసు డివిజన్

(బ్రాడ్ గేజ్)

నెం.	MG 5 MG 6 MG 7	మద్రాసు-సుమ్మడిపూడి లోకల్ పాసింజర్లు
నెం.	GP 2	సుమ్మడిపూడి-పాన్నేరి లోకల్ పాసింజరు
నెం.	PM 4	పాన్నేరి-మద్రాసు లోకల్ పాసింజరు
నెం.	429 & 430	మద్రాసు-గూడూరు పాసింజర్లు

2. ప్రయాణీకులు, రైల్వేతో సహకరించి, తమకు కలిగిన యీ స్వల్ప యిబ్బందికి సహించి, వైచేసు కార్యమును అరికట్టేందుకు సహాయపడ గోరుచున్నాము.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.



మోటారిస్టులకు కాల్‌టెక్స్ ఉత్తమ 3 ఉత్పత్తులు తీసుకోండి

IC-PLUS PETROL

ఐసి.ప్లస్ పెట్రోల్—మీ ఇంజన్‌కు శక్తిని గలిగించుటకు ఈ అతి శ్రేష్ఠమైన పెట్రోల్—ఐసి. ప్లస్. మీ ఇంజన్ కొత్తదైన, పాతదైన, అలువలేని శక్తినంతయు మీకు సమకూర్చే నిమిత్తం ఉపయుక్తమైనది ఇంకా హానికరమైన ఇంజన్ అడుగుదల, మన్నుం, మంచి శక్తిని, పీటికి తోడు ఎక్కువ మైళ్ల నడకను కలిగించును.

20-40 స్పెషల్ ఆర్ పి ఎమ్ మోటార్ ఆయిల్—మీ ఇంజన్‌ను కాపాడుటకు. ఇది సరిగ్గా ఒక్కదానియందే కి ఆయిల్స్ గలవు. అన్ని కాలములయందును, అన్ని శీతోష్ణ స్థితులలోను యుక్తమైన మోటార్ ఆయిల్. ఇది లూబ్రికేట్ చేయుటయేగాక అరుగుదలనుండి కాపాడును. మీ ఇంజన్ జీవితమును హెచ్చించును. మీకు 15% నూటికి 15 వంతుల పెట్రోల్ వాడకమును తగ్గించగల మోటార్ ఆయిల్ ఇది ఒక్కటే.

మార్‌పక్ లూబ్రికేషన్—మీరు సౌఖ్యంగా నడిపే నిమిత్తం: అతి శ్రేష్ఠమైన కాల్‌టెక్స్ మార్‌పక్‌తో—మీ కారు రానీ ఏ చేసిరైనను ఏ రకపుదైనను ప్రత్యేక లూబ్రికేషన్ చార్టు ప్రకారం లూబ్రికేట్ చేయబడవలెను అది 1000 మైళ్ల గాని అంతకుమించిన దూరమునగాని మీకు నిశ్చయమైన నడకను, అతి సులువగా నరుగుటను సౌఖ్యమును గలిగించును.

మీ సైకిలువిగారె కాల్‌టెక్స్ వ్యాపారిని కలుసుకోండి

గంటల పంచాంగం

విశ్వావసునామ సం॥ ఆషాఢ బ॥ అమావాస్య
1959 సం॥ ఆగస్టు 4 మంగళవారం
సం॥ అమావాస్య 20-4 పుష్యమి 17-16
వర్జ్యం లేదు.

గ్రహణములు:
ఖగ్రాసము ఆగస్టు 5 బుధవారం
ఖ॥ ప్రారంభము 19-51 అర్ధ 17-48
వర్జ్యం 6-21 ల 7-59 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరియని యొనరించిని
వరవర యప్రియమగు తన మనంబున కగు దా
కొనుటంబ వని పీడుకునికి
శరాయణము వరమవర కవమాల శెల్లన్
(మహాభారతము)

విశ్వావసు సం॥ ఆషాఢ బ॥ అమావాస్య
మంగళవారం

శాసనసభలో చర్చ

కడపటిరోజు జరిగిన ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణను మినహాయిస్తే, రాష్ట్ర శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై చర్చ ఇరుత్తంమీద సమంజసంగానూ, సమగ్రంగానూ సాగిందనే చెప్పవచ్చు. ప్రతిపక్షాలకు, ప్రభుత్వ పక్షానికి చెందిన పలువురు సభ్యులు ఈ చర్చ సందర్భంలో రాష్ట్రాభ్యున్నతికి అవసరమని తమకుతోచిన అనేక సూచనలు చేశారు. కొందరు యథేచ్ఛగా ప్రభుత్వ విధానాలను విమర్శిస్తే మరికొందరు సానుభూతితో నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు చేయగలిగారు.

కొత్త పన్నులద్వారా ప్రభుత్వం అదనంగా నాలుగు కోట్ల ఆదాయం ఆర్జిస్తున్నది కాని, దీనికి ప్రతిఫలంగా రాష్ట్రప్రజలకు చేసిన మేళ్లు ఏమిటని సోషలిస్టు డెమోక్రాటిక్ నాయకుడు ప్రశ్నించారు; ప్రతి ఏడాదీ ఏ యే ప్రాంతాలలో సమాజవికాస కేంద్రాలు స్థాపించదలిచారో ముందుగానే నిర్ణయించడం అవసరమనికూడా వీరుకోరారు. కొత్త పాఠశాలలు ప్రారంభించడంలో జరుగుతున్న జాప్యాన్ని ఖండించడంతోపాటు, కౌకధర దుకాణాలద్వారా పంపిణీ చేయడానికి లక్షటన్నుల బియ్యం చాలవని కూడా శ్రీ చెన్నారెడ్డి అన్నారు. ఏ దుకాణాలు ప్రారంభించినా తక్కువధరకు ఆహారధాన్యాలు లభ్యంకానిదే ప్రయోజనంవుండదనీ, ప్రస్తుతం ఎగువులు రాష్ట్ర వనరాలలో సగవంతుకు సరిపడేట్లు కూడా లభ్యంకావడంలేదని స్పష్టపరిచారు సహకార సంఘాలలో ప్రభుత్వజోక్యం ఎక్కువవుతున్నందుకు తమ అసమ్మతి తెలిపారు. వైద్యవిద్యా వ్యాప్తికి ప్రభుత్వం శ్రద్ధనహించి పనిచేస్తున్నందుకు కొందరు సభ్యులు అభినందిస్తే, మరికొందరు ప్రతిఫిర్యాదుకు ఒక ఆసుపత్రీ, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కావాలని కోరారు. రాష్ట్రావనరాలు పూర్తిగా తీరినప్పుడే ఆహారధాన్యాల ఎగుమతికి అనుమతించాలని కూడా కొందరు అభ్యర్థించారు.

ప్రజాస్వామ్య పరిపాలనా వ్యవస్థకు సహృదయ విమర్శ జీవగర్రలాంటిది. నిరంకుశ ప్రభుత్వాలు తప్ప, ప్రజాస్వామిక సూత్రానుగుణంగా వ్యవహరించదలచిన ఏ ప్రభుత్వాలు విమర్శనుత్రోసి రాజనలేవు. సభ్యులుసుహృద్భావంతో నిర్మాణాత్మకంగా సూచనలు చేసినందుకు ముఖ్యమంత్రే తమ సమాధానంలో అభినందించివున్నారు.

మిగులు రాష్ట్రమైనప్పటికీ ఆంధ్రలో ఆహారధాన్యాలధరలు విపరీతంగా పెరిగివున్న వన్న విషయం ప్రభుత్వం గమనిస్తుండకపోలేదు; ధరల తగ్గుదలకు చేసిన ప్రయత్నాలు ఫలించనిమాటకూడా వారికి తెలిసిందే. అందుచేత బహుముఖ ధాన్యీకరణ పద్ధతులను అరికట్టాలనీ, గుమతులు ఆపాలనీ ప్రభుత్వమ కోరుతూవచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఆహార మండలం ఏర్పడినప్పుడే ధరల తగ్గుదల సాధ్యమని కూడా స్పష్టపరిచింది. రెండు మూడు నెలల్లో ప్రత్యేక ఆహార మండలం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ గమనార్హమైనది. ఈ మండలం ఏర్పడడానికి ముందే ఒక్క పారిశ్రామిక పట్టణాలలో నేగాక గ్రామసీమలోకూడా చౌక దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధవహించవలసి వుంటుంది. ఇంతేగాక పారిశ్రామికంగా వెనుకబడివున్న రాష్ట్రం ముందంజవేయాలంటే విద్యుచ్ఛక్తి ముఖ్యం. ఇందుకు రాష్ట్రమధ్యలోవున్న శ్రీశైలం ప్రాజెక్టే శరణ్యం తెలంగాణా ప్రజలకు ప్రాణప్రదమైన పోచంపాడు ప్రాజెక్టును, దీన్ని త్వరగా చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన కృషి చేయవలసి వుంటుంది.

వరద ప్రాంతంలో శిస్తు నిలుపుదల

1 వ పేజీ తరువాయి

పశ్చిమ గోదావరిజిల్లాలో వరద నిరోధక పథకముల అమలునిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రసహాయం సాధించుటకు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు నీటిపారుదలశాఖమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఇవ్వాళ శాసనసభలో తెలియజేశారు

ఈ జిల్లాలోని వరదపరిస్థితులుగూర్చి జరిగిన రెండుగంటల చర్చ అనంతరం లేచి మాట్లాడుతూ, మంత్రి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సహాయం కోరనవలేదని, లేదా కేంద్రసహాయమును వినియోగించటంలో నిర్లక్ష్యంచేశారనే ఆరోపణలకు సమాధానం ఇచ్చారు.

మంత్రి ఇంకా ఇల్లా చెప్పారు.

"రాష్ట్రప్రభుత్వం గోదావరి వరద నిరోధక పథకాల, బుడమేరు మళ్లింపు కాలవ, తిమ్మలేరు మొదలగు పథకాలను తయారుచేసి ఆర్థికసహాయంకోసం కేంద్రానికి పంపివున్నారు. కేంద్రప్రభుత్వం మొదట్లో మంజూరుచేసిన రు 9 కోట్లను క్రమక్రమంగా ఒకకోటి 25 లక్షలకు తగ్గించుకుంటూ వచ్చింది. ఈ సందర్భంలో కేంద్రంలోని ప్రతినిధులను పదేపదే అపరం కూడా ఏర్పడింది నాకు ఉత్తరప్రదేశ్‌లో ఏదో ఒక పథకమునకు ఖర్చును రు 9 కోట్లనుండి 8½ కోట్లకు తగ్గించారని ఆంధ్రలో పథకాలను ఇంతవిపరీతముగా తగ్గించటంతో న్యాయం కాదు. ఉత్తరప్రదేశ్‌నుగూర్చి ప్రస్తావించిందుకు నన్ను విమర్శించాగాకూడు. మళ్లా ఆలోచిస్తామని చెప్పారు. హైదరాబాద్‌కు తిరిగివచ్చిన తరువాత గట్టిగ అనుమతి తెలుపుతూ రెండు పార్టు వ్రాశానుకూడా. రాష్ట్రప్రభుత్వము ఖర్చు పెట్టవలసిన మొత్తంతో పశ్చిమ జిల్లాలో వరదనిరోధక పథకాల నిమిత్తం గా 2½ కోట్లు ఖర్చు అయినట్లు కూడా వారికి చెప్పాం. ఢిల్లీ వెళ్లినప్పుడెల్లా మంత్రిని, ప్రణాళికాసంఘం సభ్యులను కలుసుకుంటూనే వున్నాను. కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఇక్కడికి వచ్చినప్పుడుకూడా వారికి విషయం విన్నవించాం. ఈ పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వుండవలసి వుంటుంది కాదు.

శ్రీ కొకానె వెంకటరత్నం (ఎస్. డి. పి.) సంజాయిషీకోసం అంటూ లేచి పైన ఉదహరించిన ప్రకటనను పార్లమెంటుసభ్యుల సమావేశంలో శ్రీ ఎస్. కె. పాటిల్ చేశారనీ, శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంకూడా రాయబారవర్గమునకు రాష్ట్రప్రభుత్వం పథకాలు సూచిస్తే వరదనిరోధక పథకములను కేంద్రం మంజూరు చేయగలదని చెప్పినట్లు తెలియజేశారు.

సభాపతి సభ్యుడు చాలా తీవ్రమైన ఆరోపణ చేస్తున్నారు. ఇదే ధోరణిలో మాట్లాడితే సభ్యునిని రుజువు చేయవలసిందిగా కోరవలసి వస్తుంది.

అమెరికా విదేశాంగశాఖ ఆరోపణ

వాషింగ్టన్, ఆగస్టు 1. తూర్పు ఆసియాలోని కమ్యూనిస్టు సామ్రాజ్యవాదులు లావోసులో క్లిష్టపరిస్థితిని కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని అమెరికా విదేశాంగశాఖ తన వెబ్ ఒక ప్రకటనలో ఆరోపించింది.

కేరళలో ఉపప్రభుత్వ నిర్మాణానికి సమష్టి పథకం

ప్రజాస్వామ్యపక్షాలకు పి. ఎస్. పి. నాయకుడు తానుపిళ్లై విజ్ఞప్తి

తిరువనంతపురం, ఆగస్టు 2: రాష్ట్రంలోసుపరిపాలనవీర్పాటు చేసేందుకు సమిష్టి కార్యక్రమం ప్రాతిపదికగా ఒక అంగీకారానికి రావలసినదని కేరళలోని ప్రజాస్వామ్యపక్షాలకు ప్రజాసోషలిస్టు పార్టీనాయకుడు శ్రీ పట్టం తానుపిళ్లై విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, ముస్లింలీగు, రివల్యూషనరీ సోషలిస్ట్‌పార్టీలు ఇలాంటి అంగీకారానికి రాగలవనే ఆశిస్తున్నానన్నారు.

నగర ప్రజాసోషలిస్ట్‌పార్టీ ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ తానుపిళ్లై ఇంకా ఇలా అన్నారు. "కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గద్దెదించడంలో విజయం సాధించాం. ఈశాన్యికి విపత్కరమైన కమ్యూనిజంను కేరళ నుండి, భారతదేశంనుండి గెంటివేసేందుకు మనం పూనుకోవలసి ఉంది కేరళలో మళ్లీ కమ్యూనిస్టులు అధికారంలోనికి రాకుండా చూడాలి. క్రిందటి ఎన్నికలలో ప్రజాస్వామ్య పక్షాలన్నీ ఒకదానితో ఒకటి పోటీ చేయడంతో కమ్యూనిస్టులు అధికారంలోనికి వచ్చారన్న విషయాన్ని విస్మరించరాదు. రాష్ట్రప్రజల కందరికీ శ్రేయోదాయకమైనటువంటి కార్యక్రమంపై ప్రజాస్వామ్య పక్షాలన్నీ ఒక అంగీకారానికి వస్తే, ఇప్పుడు శాసనసభలో కమ్యూనిస్టులకు గలస్థానాలలో ఐదారంతు కూడారావు. అయితే ఈ విషయాన్ని ప్రజాసోషలిస్టు పార్టీ ఇంకా పరిశీలించలేదు. రాష్ట్రంలో ఈ లక్ష్యాన్ని సాధించడంలో పార్టీ దృక్పథానికి అతీతంగా పి. యస్. పి వ్యవహరిస్తుందని హామీ ఇస్తున్నాను"

కేంద్రం జోక్యం చేసికొనకపోతే ఒక్క కేరళలోనే కాక, భారతదేశంలోనే ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లేదన్నారు.

లహిరా వాపర్థం పడిగానే పోటీ చేస్తుంది

ఎర్నాకులం, ఆగస్టు 2: కేరళలో జరగబోయే ఎన్నికలలో తాము ప్రత్యేకంగా పోటీచేయాలని కేరళ సోషలిస్ట్‌పార్టీ (లోహియావర్గం), నిశ్చయించింది. న్యాయమైనంత ఎక్కువ స్థానాలకు పోటీచేయాలని కూడా విరు నిర్ణయించారు.

కేంద్రజోక్యానికి కృషలానీ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 2 రాజ్యాంగంలో పేర్కొన్న విధుల్లో గడువు లోపుకాక పోయినా, గుమ్మరిపాలనచేసే ప్రభుత్వాన్ని అధికారంనుండి తొలగద్రోయాలని కేరళ సంఘటనలు స్పష్టం చేశాయనీ, దీనినుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠం నేర్చుకోవలసి ఉన్నదనీ ఇక్కడ బహిరంగసభలో మాట్లాడుతూ ప్రజా సోషలిస్ట్‌పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ అన్నారు. కేరళ ప్రభుత్వంపై చర్య తీసుకోవలసిందిగా కేంద్రం సందేహించింది కాని అక్కడి ప్రజాఉద్యమం ఒత్తిడివల్ల రాష్ట్రమంత్రివర్గాన్ని రద్దుచేయక తప్పలేదన్నారు.

తమ పిట్టలేని ప్రభుత్వాన్ని కూలద్రోసే ధైర్యసాహసాలు, భారతప్రజలకున్నాయని కేరళ సంఘటనలు ఋజువు చేశాయనీ, ఇదే నిజమైన ప్రజాస్వామ్యమనీ శ్రీ అశోక్ మెహతా అన్నారు

రాష్ట్రపతి జోక్యంపై అలహాబాద్ నగరకాంగ్రెస్ సంఘం ఒక గోష్ఠిని ఎర్పాటు చేసింది దీనిలో పాల్గొన్న వారంతా కేంద్రజోక్యాన్ని సమర్థించారు.

కేరళలో పరిపాలనను వ్యాధీనం చేసికొన్నందుకు రాష్ట్రపతిని అభినందిస్తూ కేరళ న్యాయవాదులసంఘాల ప్రతినిధులు ఎర్నాకులంలో సమావేశమై తీర్మానించారు. కళ్లికోటలో కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, విమోచన సమరసమితి, ముస్లింలీగు పార్టీల అధ్వర్యంలో నేడు బహిరంగసభ జరిగింది పరిపాలనను కైవశం చేసికొన్నందుకు రాష్ట్రపతికి కృతజ్ఞత తెలుపుతూ వీరు తీర్మానించారు.

గోపాలన్, డాంగేల విమర్శ

కేరళలో కేంద్రం జోక్యం చేసికొనడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పటపగలు ఖూనీచేయడమేనని ఢిల్లీలో కమ్యూనిస్టు పార్టీ నింద్రటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ లోక్‌సభలో కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు. కేరళలో శాంతిభద్రతలకుగాని, రాజ్యాంగానికిగాని భంగం వాటిల్లలేదనీ, రాజ్యాంగం 355-వ అంశాన్ని కేంద్రం ఎందుకు గమనించలేదో తెలియడంలేదనీ అన్నారు.

రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కేరళలోని ప్రజావిప్లవం కొలబద్ధఅయితే, బొంబాయిలో సంయుక్త మహారాష్ట్రసమితి, కలకత్తాలో ప్రతిపక్షాలు అలాంటి ఉద్యమాలను లేవదీయుగలవని బొంబాయిలో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు డాంగే అన్నారు భారతదేశంలో ప్రజాస్వామ్యానికి రక్షణలేదని కేరళలోని సంఘటనల వల్ల తేలిందన్నారు.

ఆంధ్ర జాతీయ కార్మిక సంఘం హర్షం

హైదరాబాదు, ఆగస్టు 2. కేరళలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టినందుకు భారత జాతీయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ హర్షం తెలియజేసింది. కేరళలోని పరిస్థితి నివారణకు ఇదొక్కటే మార్గమనీ, ఎన్నికలు త్వరలోనే జరగుతాయని ఆశిస్తున్నామనీ కార్యవర్గం తీర్మానించింది.

వ్యక్తిగతస్వేచ్ఛ పేరుతో క్రూరంగా అతిగాంచిన స్వతంత్రపార్టీ ప్రచారానికి మోసపోవద్దని శ్రామిక తరగతికి కార్యవర్గం విజ్ఞప్తిచేసింది. నాస్యవాద సమాజ స్థాపనకు కృషి చేస్తున్న శ్రామిక తరగతిని, అభ్యుదయ శక్తులను ఎగుర్కొనే ఉద్దేశంతోనే సంఘ విద్రోహ శక్తులు స్వతంత్రపార్టీని ఏర్పాటు చేశారన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి ప్రత్యేకాహ్వానంపై సభలో పాల్గొన్నారు రాష్ట్ర కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

'సహకారసేద్యం కొత్తదికాదు'

(1 వ పేజీ తరువాయి)

కూడా ఈ సంఘం సూచించింది.

శ్రీ ఎస్. జి. రంగా ఆ సంఘంలో సభ్యులు. సహకార సేద్యాన్ని నిర్బంధంగా ప్రవేశపెట్టే విషయంలో ఆయన భిన్నాభిప్రాయం ప్రకటించారు. కాని ఆయన కూడా ప్రభుత్వ భూములలో సహకార సేద్యాన్ని నిర్బంధంగా ప్రవేశ పెట్టాలని సూచించారు

1951, 1957 సంవత్సరాలలోని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలలో కాంగ్రెస్, సహకార సేద్యాన్ని వయ మార్గాన వచ్చి ప్రవేశ పెడతానన్నది.

నాగపూరులో కాంగ్రెసు, రెండవ ప్రణాళికాకాలంలో నీవా సహకార సంఘాలు స్థాపించాలనీ, ఉమ్మడి సహకార సేద్యానికి అంకురార్పణ చేయాలనీ మాత్రమే నిర్ణయించి ర్ణయించింది. ఈ ఉమ్మడి సహకారసేద్యపద్ధతిని నిర్బంధ మార్గాన కాక వయ మార్గాన మాత్రమే ప్రవేశ పెట్టాలని స్పష్టం చేసింది, అని శ్రీ నెహ్రూ వివరించారు.

స్వతంత్ర పార్టీ

స్వతంత్రపార్టీనిగురించి శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారు: శ్రీ రాజగోపాలాచారి వంటి ప్రముఖుని నాయకత్వం లభించిన ఒక ఆపార్టీ అస్తిత్వం. ఈ కొత్తపార్టీ స్వేచ్ఛా వ్యాపారవాగుల సంస్థయొక్క రాజకీయశాఖ అని నేను అన్నాది సంగతి సంపన్నులను విమర్శిస్తూ నేగాని విమర్శిస్తూ కాదు ఆ పార్టీ వారిని మీరు కన్సర్వేటివ్ అనగానీ, అభివృద్ధినిరోధకులని గానీ అనవచ్చు. రాజాలు, పెట్టుబడిదారులు, వనుకటి జమీందారులు, భూస్వాములు, వ్యాపారస్థులు మొదలయినవారు అంగులోవున్నారు వీంతా శ్రీ రాజగోపాలాచారి నాయకత్వంక్రింద ఏకంకావటం ఇంగులోని విశేషం.

ఏ వివాదంలోకిగాని రాష్ట్రపతి పేరును తీసుకురావద్దని వీరిని నేనుకోరుతున్నాను. ప్రధానిగా నాకూ రాష్ట్రపతికీ జరిగే వుత్తర ప్రత్యుత్తరాలను గురించి ఇతరులు ప్రస్తావిస్తే దానికి నేనుగానీ, ఆయనగానీ జవాబు ఇచ్చేస్థితిలో లేము. కనుక వివాదగ్రస్త విషయాలలోకి రాష్ట్రపతి పేరును తీసుకురావం ఆ పార్టీకి తగదు. కొత్తపార్టీ గాంధీజీ పేరునుకూడా తీసుకురావం అన్యాయంగా వుంది

దేశాభివృద్ధికి పథకాలు వేసుకొని పనిచేయాలం వ్యక్తిస్వాతంత్ర్యానికి భంగకరమని ఈ పార్టీ భావిస్తున్నట్లు కనపడుతోంది. రానున్న తరాలవారి నిమిత్తం పథకాలు వేయరాదనిభావించే రాజకీయపక్షం వుండే లేదేదానిలో నే జనమని శ్రీ మహానీ జనకెప్పుడో ఒకసారి అన్నారు. ఇప్పుడు ఈ పార్టీకి చెందినవారు అంటున్న మాటలు వింటూంటే నాకు విచిత్రంగావుంది. రానున్న తరాలవారి నిమిత్తం పథకాలు వేయరాదనే వీరి భావమునిమనం ఎంచుకోవలసిందేనా?

'కేరళప్రభుత్వంకూడా కేంద్ర జోక్యం కోరింది'

నెహ్రూ వెల్లడి: రాష్ట్రపతిపాలన ఏర్పాటుకు కారణాల వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 2: గత్యంతరం లేకనే కేరళలో కేంద్రం జోక్యం కలుగచేసుకొన్నదని, పరిస్థితిని అదుపులో పెట్టలేక జోక్యం చేసుకోవలసినదిగా కేంద్రాన్ని కేరళ ప్రభుత్వం కోరిందనీ నేటి సాయంకాలం జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించినట్లు తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ ఏకైక నిమిషాలసేపు మాట్లాడారు. సమావేశం మూడుగంటలు జరిగింది. కేరళలో పరిస్థితిని వివరిస్తూ, "కేంద్ర జోక్యాన్ని కేరళ ప్రభుత్వంతో పాటు ప్రతివారూ కోరారు. రాష్ట్రంలో తాము అగుపులో పెట్టలేని పరిస్థితి ఏర్పడినట్లు కేరళ ప్రభుత్వం భావించింది. అక్కడి ప్రభుత్వానికి అంత వ్యతిరేకత ఎప్పుడేది" అన్నారు.

అధిక సంఖ్యాకులు, అల్ప సంఖ్యాకులు కొన్ని సంప్రదాయాలను అనుసరించినప్పుడు మాత్రమే పార్లమెంటరీ ప్రభుత్వ విధానం కొనసాగగలదని కేరళలోని సంఘటనలు తెలిపాయనీ, వీరిలో ఒకరిపై ఒకరికి గౌరవ మర్యాదలుండాలనీ, ప్రతివారి మీదా హద్దులు చేద్దామను కుంటే అధిక సంఖ్యాకులకు హద్దుపడదనీ కూడా శ్రీ నెహ్రూ అన్నట్లు తెలిసింది.

"కేరళలో కొంతమంది హింసా చర్యలకు దిగారు ఆగస్టు 9 వ తేదీన ప్రతిపక్షాలు బ్రహ్మాండమైన ప్రదర్శన ఏర్పాటు చేయదలచాయి ఈసమయంలో హింసాకాండ జరుగకతప్పదని భావించారు అందువల్ల ప్రతివారూ కేంద్ర జోక్యాన్ని కోరారు ఈ విషయంలో ఒకడుగు ముందుకు వేసి, కేరళప్రభుత్వం కూడా కేంద్ర జోక్యాన్ని కోరిందని చెపుతున్నాను" అన్నారాయన.

శ్రీ నెహ్రూ తిరువాత ఎనిమిది మంది సభ్యులు మాట్లాడారు. కేంద్ర జోక్యం తప్పనిసరియైనదని చెప్పారు. కాని శ్రీ ఫిరోజ్ గాంధి, శ్రీమతి సుభద్రాజోషి కేరళలో కులమత వాదులతో కాంగ్రెస్ కలిసినందుకు విమర్శించారు. అయితే కేంద్ర జోక్యాన్ని వీరు సమర్థించారు. ఆందోళన ద్వారా కాక, ఎన్నికలమూలంగా మాత్రమే ఒక ప్రభుత్వాన్ని తొలగద్రోయవచ్చునన్న భావాన్ని గత పదికొండు సంవత్సరాలలోని కాంగ్రెస్ పాలన కలుగజేసిందని వీరన్నట్లు తెలిసింది. శ్రీ ఫిరోజ్ గాంధి కాంగ్రెస్ విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. కేరళలో ఇంతవరకూ ముస్లిం లీగు ప్రధానపాత్రి వహించిందనీ, వచ్చే ఎన్నికలలోకూడా వీరు అధిక స్థానాలు కోరతారని ఆయన అన్నారు. కేరళలో ఈ పార్టీ సాధించిన విజయంవల్ల ఈ పార్టీని దేశవ్యాప్తంగా పునర్నిర్మించాలని భావిస్తోందన్నారు. గత రెండు, మూడు నెలలలోను కేరళకుఇతరప్రదేశాలనుండి అమితమైన ధనం ఏ విధంగా చేరిందో చెప్పవలసి ఉన్నదని ప్రధాన మంత్రిని కోరారు. శ్రీ గాంధి ఉపన్యాసానికి కొంతమంది సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

అనంతరం శ్రీ సుబాహ్ పీర్ త్యాగి మాట్లాడుతూ, కాంగ్రెస్ తన గోరీని తానే కట్టుకొంటోందనీ, ఈ విషయమై ఇతర పార్టీలను నిందించవలసిన పని లేదని అన్నారు.

ఇదివరలోని పార్టీ సమావేశాలలో ఎప్పుడూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇంతటి ఘాటయిన విమర్శను ఎదుర్కోలేదని విషయజ్ఞులు భావిస్తున్నారు. కేరళ పరిస్థితిని రేపుకూడా పార్టీ చర్చిస్తుంది.

కేరళ సభ్యుడు శ్రీ జార్జి థామస్ కొత్తుకపల్లి, ఈ మధ్య కేరళలో పర్యటించిన పశ్చిమ బెంగాల్ సభ్యుడు శ్రీ మైతి విమర్శలకు తగిన సమాధానాలు ఇచ్చారు. ప్రజా విప్లవం చెలరేగి, ప్రతిపక్షాలన్నీ ఏకంకావలసినట్టి అవాధారణ పరిస్థితిని కమ్యూనిస్టులు కల్పించారని వీరు స్పష్టం చేశారు. కమ్యూనిస్టు ప్రభుత్వ దుష్పరిపాలనవల్ల ప్రజలకు ప్రభుత్వ వ్యతిరేకాందోళనను తేవడీయడం అదుపులోకి రాకపోయిందని జార్జి థామస్ అన్నారు ప్రజల భావాలను తెలిసికోనేందుకు ఇప్పుడైనా వారి కేరళకు రావలసినదిగా శ్రీ ఫిరోజ్ గాంధిని ఆయన ఆహ్వానించారు.

పెళ్లి మాస్లేకాని పరిస్థితి అర్థం కాదు

కేరళలో ప్రస్తుతంకుండా అక్కడి పరిస్థితి అర్థంచేసికోవడం చాలాకష్టమని ఒక సందర్భంలో శ్రీ నెహ్రూ అన్నట్లు తెలుస్తోంది. కేరళలో అసాధారణమైన చిక్కులతో కూడిన పరిస్థితి ఏర్పడిందన్నారు కేరళలో కేంద్రం తీసుకున్న చర్యతో ఈ సమస్య తీరిపోలేదనీ, ఈ చర్య తీసుకున్నందువల్ల కలిగే ఫలితాలను ఎగుర్కోవలసి ఉన్నదనీ కూడా ఆయన చెప్పారు.

కేరళలో తమప్యాటన అనుభవాలను వివరిస్తూ, రాష్ట్రం రెండు వర్గాలుగా విభజింపబడిందనీ, వీరిమధ్య పెట్టనిగోడ ఏర్పడిందనీ, ఒకరితో ఒకరికి ఎమాత్రం పొత్తులేదనీ చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ కలియడానికి కారణ మేమిటని కేరళ ముఖ్యమంత్రిని తాము ప్రశ్నించామనీ, కాని దానికి సమాధాన మేమీ ఆయన చెప్పలేదనీ శ్రీ నెహ్రూ అన్నారు. తిరువాతి కమ్యూనిస్టు నాయకులు కొంతమంది పరిస్థితిని వివరించారన్నారు.

సలహాల నిరాకరణ

రాష్ట్రంలోని రెండు వ్యతిరేక శిబిరాలకు ఒకవిధమైన అంగీకారాన్ని సదర్భపరం మొదటి సమస్యగా తమపరిశీలనలో తోచిందనీ, అంగువల్ల నే ఈ నాభియులూ సంప్రదింపులు జరపాలనీ, రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగాలనీ తాము సూచించామన్నారు. కాని ఈరెండింటిలో ఏ ఒక్కదానినీ ఉభయపక్షాలు అంగీకరించలేదన్నారు. తిరువాతి ఉద్యమాన్ని అణచేందుకు రాష్ట్రప్రభుత్వం ఎంతప్రయత్నించినా ప్రతిపక్షాల బలం పెరిగిందనీ, ఉద్యమాన్ని అణచడం ప్రభుత్వానికి సాధ్యం కాకపోయిందనీ, శ్రీ నెహ్రూ తెలిపారు.

కేరళ ప్రభుత్వ పరిపాలనపై విచారణ జరపాలని ఇంతవరకు పార్లమెంటులో వచ్చిన సూచనను ప్రస్తావించి, రాష్ట్రప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టరాదనీ, అందువల్ల కేరళపై పార్లమెంటులో చర్చ జరగరాదనీ అప్పుడు హోంమంత్రి పాంథ్‌వారనీ, ఒక విధంగా కేరళ ప్రభుత్వానికి రక్షణ ఇవ్వాలని కేంద్రం భావించిందనీ అన్నారు.

గవర్నర్‌తో శ్రీ శంకర్ సంప్రదింపులు

తిరువనంతపురం, ఆగస్టు 2. కేరళ ప్రజా కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీశంకర్ నేటి సాయంకాలం గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావును కలిసి కొంతసేపు సంప్రదించారు. రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పాటుకు అవసరమైన చర్యలన్నిటినీ తక్షణమే తీసుకోవలసినదిగా గవర్నరును ఆయన కోరినట్లు తెలుస్తోంది.

క్రిందటి వారంలో ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చిన తంతి, తపాలా శాఖ డైరెక్టరు జనరల్ శ్రీ వి. శంకర్‌ను కూడా ఆయన కలిసికొన్నారు.

కేంద్రం జోక్యంపై కైరోపత్రిక వ్యాఖ్యానం

కైరో, ఆగస్టు 2: అభివృద్ధిని సాధించేందుకు ప్రజలపై ఒత్తిడి తీసుకురావడంవల్లనే కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం పతనమైందని ప్రముఖ అరబ్ దినపత్రిక 'అల్ హుదా' సంపాదకీయం వ్రాసింది. అభివృద్ధి అన్నది ఎంతమంచిదయినా, ప్రజలు ఒత్తిడికి సహించరనీ, ప్రజల సహకారంతో అభివృద్ధిని సాధించవలసి ఉన్నదని, కాని ఈ సహకారాన్ని పొందడంలో కేరళ ప్రభుత్వం విఫలమైందనీ ఈ పత్రిక పేర్కొంది:

ఐహికసుఖంకన్న ధర్మ రక్షణకే ప్రాధాన్యం

స్వతంత్రపార్టీలక్ష్యాలు వివరిస్తూ రాజాజీ ప్రకటన

స్వతంత్రపార్టీ ప్రథమ సమావేశం నేటితో అంతమైపోయింది. 21 సూత్రాల కార్యక్రమాన్ని ఈ సభ ఆమోదించింది.

శ్రీ హనుమంతయ్య, శ్రీ కె. ఎం. మున్షీ, శ్రీ వి. పి. మీనన్ శ్రీ రత్నస్వామి మొదలియార్ లు స్వతంత్రపార్టీ బహిరంగ సమావేశంలో మాట్లాడారు. ప్రొఫెసర్ రంగా ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీమన్ రాజగోపాలాచారి ఉపసంహారోపన్యాసం ఇచ్చారు. ఈ ఉపన్యాసంలో ఆయన కాంగ్రెసు తప్పుడుమార్గంలో పడినందుకు విచారం వ్యక్తంచేశారు. కాంగ్రెసులో నేను చాలాకాలం వున్నాను. కాంగ్రెసు వాయపలంతా నాకు మిత్రులు, సహచరులు, ఈ రెండు కారణాలవల్ల నాకు ఈ విచారం తప్పలేదు" అన్నారు.

కాంగ్రెసువారు దేశంలో ప్రజల ఐహిక సుఖాలను ఎక్కువ చేయాలని పెట్టుకున్నట్లు వారి కార్యక్రమాలవల్ల తెలుస్తోందని, అందువల్ల ఆ ఐహిక సుఖం పెరిగినా, పెరక్కపోయినా, దేశంలో గురాశ, లోభం, మొదలైనవి మాత్రం పెరిగాయని, ఇవి ఇట్లా పెరగడం ఎంతమాత్రం మంచిదికాదు కాబట్టి, వాటిని తిరుగుముఖం పట్టించి, ధర్మానికి దేశంలో అగ్రస్థానంఅప్పట్లు చేయాలని ఆయనకోరారు.

"ఈ ధర్మాన్ని స్థాపించవలసిన భాధ్యత స్వతంత్రపార్టీది; దేశంలో యువజనులది; ఈ ధర్మంయందు నిష్ఠపెట్టుకొని యువకులంతా స్వతంత్రపార్టీలో చేరాలి. చెరి ధర్మాన్ని స్థాపించాలి. నేను చెబుతున్న ధర్మం పురాణ భారత ఉజ్వల చరిత్రలోంచి పుట్టుకు వచ్చినటువంటిది. నేను వీటిని ఎప్పుడూ వదులుకోను. కొత్త ధర్మాలు వచ్చాయని, వాటికోసం పాత ధర్మాలను వదులుకోవడం బాలక్షణం కాదు" అని చెప్పారు.

స్వతంత్రపార్టీలో చేరినవారికి సర్వస్వేచ్ఛలు వుంటాయని, ఇది

ఆక్షేపలు పాక్షేపలు

తే 28-7-59వ ఆంధ్రపత్రిక 8 వ పేజీ 5 కాలంలో పై ప్రకటనలో అడ్రసు కొత్తపేట, మదనపల్లి తాలూకా అని ప్రకటింపబడినది పొరబాటు "కొత్తకోట" మదనపల్లి తాలూకా అని సవరించి చదువుకోగోరడమైనది.

విలేజ వైద్య శిక్షణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జి.వో నెం. 2266 నుసరించి చిత్తూరుజిల్లా-పుంగనూరులో [ఎలూరులోని శిక్షణ వలె] "విలేజ వైద్యశిక్షణకేంద్రము" ప్రారంభమగును మన్నది. వైద్యులగు స్త్రీలు, పురుషులు, తమ దరఖాస్తులు నేనుగా: విలేజ వైద్యశిక్షణ శాఖ, ఆయుర్వేద హోమియోవైద్య సమితి పుంగనూరుహౌస్టు, చిత్తూరు జిల్లా అను అడ్రసుకు ఆగస్టు 31 కి పంపాలి.

కొవలెసిన

గుడివాడ మెటర్నిటి అండ్ చైల్డ్ వెల్ ఫేర్ సెంటర్ లో I-వ గ్రేడు డి మెడికల్ ఆఫీసుగా నియమింపబడుటకు ఎం బి., బి. ఎస్ డిగ్రీ పొందిన అభ్యర్థుల నుండి 20-8 59 నేటీలోగా దరఖాస్తులు యీ క్రింది షరతుల కందాగునకు చేరునట్లు పంపగోరబడుచున్నవి. జీతం స్కేలు రు 200 25/2-400. ఉద్యోగము: ఖాయమైనది.

టి. కమలనిధి,
మునిసిపల్ కమిషనర్, గుడివాడ.

11 లక్షల ఆస్తి, 19 ప్రాణాలు నష్టం

సౌరాష్ట్రలో అతివృష్టి

వరదల పలితం

రాజకోట, ఆగస్టు 2: సౌరాష్ట్ర ప్రాంతంలో ఇటీవలి విపరీత వానలు, వరదలవల్ల ప్రభుత్వానికికానీ, ప్రయివేటు వ్యక్తులకికానీ మొత్తం 11 లక్షల రూపాయలఆస్తి నష్టమయిందని, 19 మంది మృతిచెందారనీ బొంబాయి రెవిన్యూ మంత్రి శ్రీ ఆర్. యు. పరీఖ్ తెలిపారు.

బజ్జా, జూనాగఢ్, ప్రతిపంటలు దెబ్బతిన్నాయనీ, నాలుగైదు వేల ఇండ్లు కూలిపోవటమో బాగా నష్టపడటమో జరిగిందని కూడా ఆయన అన్నారు.

లారీ అమ్మకము

మద్రాసు కోర్-ఆపరేటివ్ మోటార్ ట్రాన్స్పోర్టు సొసైటీ (ఫార్ ఎక్స్-సర్వీస్ మెన్) లిమిటెడ్ వారికి చెందిన ఎం. ఎస్. పి. 8161 లారీ ఆంధ్ర, మద్రాసురాష్ట్రముల పర్మిట్లతో సొసైటీ ఆవరణములో 7-8-59 తేదీ మధ్యాహ్నం 3 గం. లకు విక్రయింపబడును. వివరములు కావలసినవారు సొసైటీనుండి పొందవచ్చును. ది మద్రాసు కోర్-ఆపరేటివ్ మోటారు ట్రాన్స్పోర్టులిమిటెడ్ (ఫార్ ఎక్స్-సర్వీస్ మెన్) లిమిటెడ్, పోర్టు సీస్ బర్సీ వీధి, జి. టి. మద్రాసు-1.

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

నీరాసంఘాల పథకం: బంజర్లసాగుకు ట్రాక్టర్లు

హైదరాబాద్, ఆగస్టు 3: నీరా సంఘాల పథకమును విరమించాలని గాని లేక వాటిని చెల్లము, పంచదారవృత్తి సంఘాలుగా మార్చాలని గాని ఆలోచన లేదని అంతరింగికశాఖ మంత్రి శ్రీ ఎం. నరసింగరావు గత శుక్రవారం శాసనసభలో శ్రీ ఎం. సత్యనారాయణరాజుకు చెప్పారు.

శ్రీ బి. అప్పారావు ప్రశ్నకు సమాధానం ఇస్తూ విశాఖపట్నం జిల్లాలో 26 నీరా సంఘాలు వున్నాయనీ వాని వలన ప్రభుత్వమునకు ఆదాయం ఏమీ రావటంలేదనీ మంత్రి అన్నారు.

శ్రీ కల్లూరు సుబ్బారావు గీసిన నీరా ఎంతసేపటిలో కల్లుగా మారుతుందండీ?

మంత్రి అది అందరికీ తెలిసిందే.

శ్రీ సుబ్బారావు: నీరా కేంద్రాలు కల్లుగుత్తకొణాలుగా పనిచేస్తున్నాయని ప్రభుత్వానికి తెలుసా?

మంత్రి: అనే వింటున్నామండి?

శ్రీ పి. యస్. అప్పారావు: అల్లాంటప్పుడు వానిని కల్లుదుకాణాలుగానే ఎందుకు గుర్తించరు?

మంత్రి: ఇది అఖిలభారతదేశానికి సంబంధించిన సమస్య.

శ్రీ సుబ్బారావు: నీరా సంఘాల ద్వారా ఊరూరికి, ఇంటింటికీ ప్రభుత్వం కల్లు అందజేసుంటని తెలుసా?

మంత్రి. అది నిజంకాదు.

శ్రీ గోపిడి రంగారెడ్డి: నీరాను ఇంటింటికి తీసుకొనివెళ్ళి కల్లుగా మార్చుకొని వాడుతున్నారని ప్రభుత్వానికి తెలుసా?

మంత్రి: అల్లాంటి గురుతాచారాలు, దొంగతనాలు వగైరా చాలా జరుగుతున్నాయి. ఏమి చేస్తాము.

బంజర్లసాగుకు ట్రాక్టర్ల సప్లయి

ముఖ్యంగా చేసిన బంజర్ల సాగు నిమిత్తం హరిజనులకు ఉచితముగా ట్రాక్టర్లను సరఫరా చేయాలనే ప్రతిపాదన ఏమీ లేదని వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి శ్రీ కొత్తపల్లి రెడ్డికి చెప్పారు.

దేవస్థానం కార్యనిర్వహణ ఉద్యోగులు

ఆంధ్రప్రాంతంలో ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదు శ్రేణి దేవస్థానం కార్యనిర్వహణ ఉద్యోగులు పరస్పరగా 1, 4, 30, 58, 88 మంది వున్నారని శ్రీ అప్పలస్వామికి ధర్మదాయశాఖమంత్రి తిరుపుర శ్రీ పండితయ్య చెప్పారు. తెలంగాణాప్రాంతంలో 22 మంది 'ముంతసిం'లు వున్నారన్నారు. ఆంధ్రలో ఒకటిన్నర వారిజన్ అయిదవ శ్రేణి కార్యనిర్వహణ ఉద్యోగి వున్నట్లు తెలియజేశారు.

బాంక్ కొలత అభివృద్ధి

కొలతక్రింద ఆయకటును వృద్ధిచేసే నిమిత్తం కృష్ణాజిల్లాలో బాంక్ కొలతను అభివృద్ధి చెయ్యటగూర్చి పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు పరిశీలిస్తున్నట్లు పబ్లిక్ వర్క్స్మంత్రి శ్రీ జి. వి. నరసింగరావు శ్రీ వై. చన్నయ్యకు చెప్పారు.

సమర్థులైన వారిని జడ్జీలుగా నియమించడానికి వీలుగా, మొత్తం జిల్లా జడ్జీల ఉద్యోగాలలో నూటికి 33 1/3 శాతములు ఉద్యోగాలకు మించకుండా-న్యాయ వాదులలో సమర్థులై వారి కోసం, హైకోర్టుతో సంప్రతించి కేటాయించటం జరిగింది. అయితే ఇప్పటికు వున్న జడ్జీలు తక్కువైనందువల్ల ఒకేసారి బాగుగురిని తీసుకోవలసి వచ్చింది."

ప్రధానాధ్యాపకునిపై ఫిర్యాదులు

నిజామ్ కళాశాల ఇటీవలకటి ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎమ్. ప్రసాదరావు పై వచ్చిన ఫిర్యాదులను విచారించడానికి ఒక సంఘాన్ని ఈ స్వామినియా విశ్వవిద్యాలయం అధికారులు నియమించిన మాటనిజమేనని శ్రీ పి. నరసింగారావుకు బదులు శ్రీ జె. టి. పెర్నాండీ అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పారు. ఈ సంఘానికి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ స్పిన్ అధ్యక్షుడు. ఇది ఈ స్వామినియా విశ్వవిద్యాలయానికి సంబంధించిన వ్యవహారం. విచారణ సంఘం నివేదికను విశ్వవిద్యాలయం ప్రచురించిన తరువాతి, లేదా రహస్యం అని, వారు భావించకపోతే ఆ నివేదికను సభ్యులకు అందజేసామని కూడా మంత్రి చెప్పారు.

రాయదుర్గం తాలూకాలో వాణిజ్యపంటలకు దెబ్బ

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకాలో ప్రతి, వేరుశెనగ వంటి వాణిజ్య పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నవి. ఆ తాలూకాకు రైతులకు ప్రత్యేక కిస్తు మినహాయింపు సౌకర్యం ఇచ్చేసంగతి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి చెప్పారు.

పూడు సంవత్సరాల డిగ్రీ తరగతులను ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత ఆంధ్రప్రాంతంలోని జూనియర్ కాలేజీలలో ప్రవేశ సంఖ్యపై విద్యార్థుల సంఖ్య తగ్గిందా. సంతకతిని కళాశాలలో విద్యార్థులసంఖ్య పెరిగిందని విద్యాశాఖ మంత్రి చెప్పారు.

టైప్ రైటింగ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాసంచాలి ఆధ్వర్యమున 1959 లో జరిగిన ఇంగ్లీషు, తెలుగు టైప్ రైటింగ్ పరీక్షలలో ఈ కింది విద్యార్థులు కృతార్థులైనారు.

ఇంగ్లీషు టైప్‌రైటింగ్ లోయర్ గ్రేడ్

మొదటితరగతిలో ఎవరూ కృతార్థులు కాలేదు.

11 రెండవ తరగతి

బరంపురం: 4 12

శ్రీ కాకుళం: 65 72 84

విజయనగరం: 128 130 131 153 154 155 164 172 174 175 177 188 198 203 214 217.

విశాఖపట్టణం: 260 261 262 264 266 268 269 271 273 275 287 289 294 296 300 317 319 331 334 336 337 344 355 366 369 371 374 376 377 380 381 383 384 387 396 436 437 439 440 444 446 448 449 450 453 455 460 463 469 472 473 474 476 477 480 481 482 524 531 532 534 538 539 546 547 564 565 566 569 570 576 577 582 605 606 607 608 609 637 656 663 665 680 685 687.

285 వ నవంబరు విద్యార్థి ఫలితం నిలిపివేశారు.

కాకినాడ: 804 807 811 826 827 831 837 841 843 844 846 847 859 863 864 866 867 868 870 871 872 875 877 880 890 893 903 904 907 910 915 920 923 934 948 951 955 958 962 964 965 969 971 973 974 979 984 1004 06 24 28 42 57 75 79 82 83 91 1102 07 14 15 54 61 65 67 91 96 1200 08 52.

అమలాపురం: 1341 44 1407 17 21 36 40 54.

రాజమండ్రి: 1512 14 17 22 28 40 43 61 62 65 68 72 73 74 75 81 84 85 88 96 97 1607 12 13 14 16 21 41 45 56 75 88 90 1723 25 32 38 43 47 55 1816 31 34

ఏలూరు: 1954 55 57 92 2000 18 20 26 36 41 42 47 2170.

భీమవరం: 2227 33 35 37 42 47 49 53 85 2317 20 21 25 27 29 44 45 46 50 59 69 77 89 90. 95 96 2402 03 06 08 35 37 38 45 47 49 53 71 84 89 90 91 97 2512 15 18 21 55 84 2600.

బందరు: 37 39 43 64 84 92 94 98 2703 09 37 40 41 42 49 63 66 68 69 70 73 2801 04 07 09 10 11 22 46 58 63 69 92 2902 05 06 14 15 17 18 19 22 28 38 87 99 3003 08 31 33 39 43 53 59 67 81.

విజయవాడ: 92 3208 15 18 19 27 28 29 30 31 33 36 76 77 3306 09 15 22 39 40 51 58 59 61 65 68 3401 04 15 47 48 52 3500 01 18 45 81 84 87 97 98 3603 23 3700 22 41 55 63.

గుంటూరు: 3997 4004 05 07 08 14 20 21 28 32 38 45 46 47 50 52 57 59 60 61 63 64 65 68 84 86 88 96 4109 29 42 51 53 81 82 4223 24 32 39 40 41 43 45 53 59 66 72 75 79 80 88 91 95 4306 16 17 18 42 4432 43 45 46 53 54 57.

బాపట్ల: 4656 60 64 69 80 82 96 93 99 702 10 11 13 25 28 39 45 53 66 68 92 806 9 11 50.

ఒంగోలు: 4863 64 65 66 67 70 72 74 75 76 77 78 84 905 6.

నెల్లూరు: 4937 38 40 46 57 71 77 83 94 98 5007 8 10 31 35 37 39 42 43 46 49 53 54 63 69 70 72 73 75 79 84 85 86 89 94 124 30 31 34 35 37 38 39 45 53 54 72 73 80 81 85 86.

కర్నూలు: 5285 97 99 355 69 78 90 93 425 26 41 69 95 515 19 23.

అనంతపురం: 5595 96 605 14 15 17 18 20 23 26 43 50 62 74 75 80 91 701 2 5 6 8 9 11 12 18 45 66 67 69 81 87 94 95 97 800 5 8 11 31.

కడప: 5881 88 92 93 96 907 14 16 36 44 48 49 51 54 58 60 61 62 66 85 87 90 92 6020 21 22 39 55 58 68-ఎ.

చిత్తూరు:- 6097 6106 6108 6110 6111 6130 6132 6134 6141 6163 6168 6170 6171 6172 6174 6176-ఎ 6178 6179 6182 6184 6196 6199 6211 6212 6214 6215 6220 6221 6222 6224 6231 6243 6246.

తిరుపతి :- 6289 6292 6297 6299 6300 6301 6302 6304 6310 6311 6322 6327 6328 6334 6335 6348 6349 6352 6357 6363...

హైదరాబాద్ :-6399 6415 6423 6441 6460.

తెనాలి :- 6743 6750 6751 6753 6754 6757 6762 6765 6770 6773 6776 6779 6780 6781 6784 6785 6788 6789 6790 6793 6794 6796 6797 7803 6832 6834 6835 6836 6838 6839 6840 6845 6848 6849 6850 6851 6852 6854 6856 6857 6859 6860 6861 6864 6865 6867 6868 6869 6870 6871 6872 6874 6876 6878 6879 6883 6886 6889 6910 6913 6915 6919 6921 6 25 6927 6964 6965 6966 6967 69 9 6983 6988 6998 7000 7001 7002 7003 7006 7010 7011 7013 7022 7027 7028 7030 7043 7045 7048 7052 7056 7058 7060 7093 7103 7132.

హాయర్ గ్రేడు

మొదటితరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

రెండవతరగతి: బరంపురం, శ్రీకాకుళం, విజయనగరం: ఎవరూ కృతార్థులు కాలేదు.

విశాఖపట్టణం: 280 306 358 361 415 490 492 494 496 497 521.

కాకినాడ: 855 991 1217 1222.

అమలాపురం: ఎవరూ కృతార్థులు కాలేదు.

రాజమండ్రి: 1698 మాత్రమే.

ఏలూరు. 2066 2084.

భీమవరం: 2269 2358

బందరు: 2751 3025 3105.

విజయవాడ: 3283 3284 3507 3595 3696 3746 3769.

గుంటూరు 4204 4205 4472 4474

బాపట్ల, ఒంగోలు: ఎవరూ కృతార్థులు కాలేదు.

నెల్లూరు: 4939 4945 5117 5120.

కర్నూలు: 5324.

అనంతపురం, కడప: ఎవరూ కృతార్థులు కాలేదు.

చిత్తూరు: 6123 6152.

తిరుపతి: 6314 6371 6372.

హైదరాబాదు: 6427.

తెనాలి: 6891 6898 6906 6974 7004 7028 7138.

తెలుగు టైప్‌రైటింగ్- లోయర్ గ్రేడు

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

రెండవ తరగతి

విశాఖపట్టణం: 589.

కాకినాడ: 828.

ఏలూరు: ఎవరూ కృతార్థులు కాలేదు.

భీమవరం: 2263 2278 2351 2352 2367 2417 2516 2570.

బందరు: 2755 3019.

విజయవాడ: 3266 3274 3275 3277 3380 3417 3721.

అనంతపురం: ఎవరూ కృతార్థులు కాలేదు.

హాయర్ గ్రేడు

మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.

రెండవ తరగతి

కాకినాడ: 830 1120.

భీమవరం: 2415 2609 2612 2613 2621 2623 2631.

బందరు: 2838 3103.

హైదరాబాదు: 6503.

టెండరు నోటీసు

కర్నూలుజిల్లా, బోయలకుంట్ల తాలూకా బోయలకుంట్లపంచాయితీ యీ క్రింద నుదహరించిన ఆఫీసు బిల్డింగు కట్టుటకు సీల్డు టెండర్లు 16-8-59 సాయంత్రము 4 గంటల వరకు పంచాయతీ స్పెషల్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. పదకొండు టెండర్లు ఆ సాయంత్రము 5 గంటలకు తెరవబడును. డిపాజిట్టు లేని టెండర్లు తీసుకొనబడవు. మిగత వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

గ్రాంటువర్క్: ఆఫీసు బిల్డింగు కట్టుట. ఎస్టిమేటు మొత్తము: రు. 14400/- డిపాజిట్టు రు. 5%

టి. సీతారామయ్య,
స్పెషల్ ఆఫీసరు.

మైసూరు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

వస్తువుల ఉత్పత్తిలోను, పరిశ్రమలయందు ప్రాసెసింగ్ యంగు నిమగ్నమైయున్న పారిశ్రామిక సంస్థలకు, లేక మైనింగు సంస్థలకు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పంపకముచేయు సంస్థలకు ఋణములు అవసరమయితే, దరఖాస్తులు పంపుకొన్నయెడల, వారి దరఖాస్తులు సంతోషపూర్వకముగా పరిశీలించెదమని మైసూరు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వారు ప్రకటిస్తున్నారు.

ఋణమును కోరువారు మేనేజింగ్ డైరెక్టర్, మైసూరు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ వారితో ఉత్తరముల ద్వారాగాని లేక 'ఆంధ్రూస్ బిల్డింగ్', నెం. 2, మహాత్మాగాంధీ రోడ్, బెంగుళూరు-1 నందలి కార్పొరేషన్ ఆఫీసులో పనివేళలలో కలుసుకొనిగాని, ఋణములు యిచ్చే పద్ధతి, షరతులు, నిబంధనలు వివరముగా తెలిసికొనవచ్చును.

కాఫీ బోర్డు, బెంగుళూరు

మైసూరునందు 1959 జూలై 28 తేదీన జరిగిన కాఫీ పూల్ అమ్మకములో యీ క్రింది రకములు, తరగతుల కాఫీ దేశీయవాడుకకై టోకు వర్తకులకు విడుదల చేయబడినది.

క్రమ నెం.	రకము, తరగతి	కిలోస్ పరిమాణం	50 కిస్తులు యూనిట్ 1 టికి లేక సుమారు 112 పౌనులు ధరలు (రూపాయలలో) ఎక్స్ బాగ్స్-ఎక్సువర్క్స్
	ప్లాంటేషన్		
1.	,, పిబి	49,772	258/20 నుండి 255/30 వరకు
2.	,, II పిబి	600	237/00 ,,
3.	,, ఏ	1,13.407	256/50 ,, 262/85 ,,
4.	,, II ఏ	6,583	248/00 ,,
5.	,, బి	20,000	236/60 ,, 245/85 ,,
6.	,, టి	60,346	220/20 ,, 241/55 ,,
7.	,, II టి	8,000	188/00 ,, 190/40 ,,
8.	,, బల్క్	2,889	208/65 ,, 210/20 ,,
9.	స్వీపింగ్స్	1,082	200/00 ,,
10.	టెయిల్స్ & లైట్స్	859	248/00 ,,
	మొత్తం	2,52,488	
	అరేబికా చెర్రీ		
1.	అరేబికా చెర్రీ పిబి	28,915	196/00 ,, 200/75 ,,
2.	,, గ్లీనింగ్స్ పిబి	16,202	118/95 ,, 216/90 ,,
3.	,, స్ట్రిపింగ్స్ పిబి	8,694	197/75 ,, 202/80 ,,
4.	,, బల్క్	49,862	150/10 ,, 193/10 ,,
5.	,, గ్లీనింగ్స్ బిసి	26,469	187/50 ,, 191/10 ,,
6.	,, ఇపి టెయిల్స్ బల్క్	1,060	195/90 ...
7.	,, డబ్ల్యు/సి బిసి	8,367	178/60 ,, 198/10 ,,
8.	,, డబ్ల్యు/సి	1,850	210/60 ...
9.	,, గ్లీనింగ్స్ ప్లాట్స్	3,659	200/20 ,, 218/95 ,,
10.	,, ఇపి గ్లీనింగ్స్ బల్క్	9 900	181/25 ,, 182/95 ,,
11.	,, టెయిల్స్ బల్క్	3,000	207/40 ...
12.	,, చెర్రీ ప్లాట్స్	1,949	170/90 ,, 196/50 ,,
	మొత్తం	1,49,427	
	రోబస్టా		
1.	రోబస్టా పిబి	82,596.50	154/90 ,, 160/20 ,,
2.	,, ప్లాట్స్	90,491	153/70 ,, 160/20 ,,
3.	,, ఇపి బల్క్	22 174	154/00 ,, 157/60 ,,
4.	,, ఇపి ప్లాట్స్	27,086	156/10 ,, 157/10 ,,
5.	,, బిసి	72,600	155/25 ,, 158/65 ,,
6.	,, బ్లాక్స్/బ్రౌన్సు	50,000	134/00 ,, 141/65 ,,
7.	,, గ్లీనింగ్స్/బిట్స్	578	72/00 ...
8.	,, బల్క్	422	158/20 ...
9.	స్వీపింగ్స్	740	150/00 ...
10.	టియల్స్/బిర్స్/బిట్స్	600	130/15 ...
	మొత్తం	3 47 282.50	
	రోబస్టా పార్చిమెంట్		
1.	రోబస్టా పిబి	848	162/70 ...
2.	,, ప్లాట్స్	876	160/20 ...
	మొత్తం	1,219	
	అన్ని కలిసిన మొత్తం,	7,60,416.50	

[illegible] బెంగుళూరు. తేదీ 30-7-59.

జి. ఎస్. శ్రీనివాసన్ ఐ. ఏ. ఎస్.
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

ప్రజాస్వామ్యంలో వ్యక్తుల ప్రాబల్యం

ఆచార్య వినోబా భావే వ్యాఖ్య

శ్రీనగర్, ఆగస్టు 2: "ప్రజాస్వామ్యంకన్న ఉత్తమమైన వ్యవస్థ లేదు అయినా అధిక సంఖ్యాకుల బలంఉన్న పక్షాలే ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తూఉంటవి. అవి అధికారాన్ని విడిచిపెట్టవు" అని భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావే నేడు ఇక్కడ చెప్పారు.

"ప్రజాస్వామ్యంలో సహితం అధికారం కొలదిమంది వ్యక్తుల చేతులలో కేంద్రీకృతమై ఉంటుంది. వారు వికేంద్రీకరణతో వ్యవహరించకపోతే మానవజాతి ఎంతటి విపత్తుకు గురిఅవుతుందో చెప్పడం కష్టం" అనికూడా ప్రార్థన సమావేశంలో ఆచార్యభావే అన్నారు.

ప్రపంచం రెండు కూటములుగా విభక్తమైఉన్న ప్రస్తుత సమయంలో నైతిక విలువల ప్రాధాన్యాన్ని ప్రపంచ ప్రజలు గుర్తించేటట్లు చేయడం అవసరమని ఆయన అన్నారు,

అధికారంలోఉన్న పక్షాన్ని ప్రతిపక్షాలు నిర్మాణాత్మకమైన విధంగా విమర్శించడం అవశ్యకమని ఆచార్య భావే విజ్ఞప్తిచేశారు.

భూములు లేనివారి కొరకు అయిదు కోట్ల ఎకరాలభూమి, అయిదులక్షల గ్రామాలు గ్రామదాన ఉద్యమం క్రిందను సేకరించడానికి తాను యాత్ర సాగిస్తున్నట్లు ఆయనచెప్పారు.

శ్రీనగర్‌లో ఆచార్య వినోబాభావే రాక

శ్రీనగర్, ఆగస్టు 2: సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే ఈ వేళ కేవలమాత్రమున ఈ పట్టణానికి చేరారు

సర్వత్రా పరిహాగుదలలో ఆయనకు కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యకర్తలు, కార్యదర్శి శ్రీ బక్షీ అబ్దుల్ రషీద్, రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ శ్యామ్‌లాల్ సరాఫ్, పురపాలక సంఘ సభ్యులు స్వాగతం చెప్పారు.

వినోబాజీ, తమబృందంతో కలిసి నాలుగు మైళ్ళు చినుకులు పడుతున్నా నడిచి, నగరమధ్యంలోఉన్న "వయా కాశ్మీర్ ఉద్యానవనం" వద్దకువచ్చారు. అక్కడ ఆయనకు ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులామ్‌మహమ్మద్ పూలహారం వేశారు.

ఉద్యానవనంలో సమావేశమైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ భావే ఇలా అన్నారు: "భారతదేశానికి శిరస్థానంలోఉన్న ఈ రాష్ట్రం సర్వోదయ రాష్ట్రంగాను, చరిత్రప్రసిద్ధమైన శ్రీనగర్ పట్టణం ఎల్లప్పుడు పట్టణంగాను ఉండాలని కోరుతున్నాను.'

"ఈ రాష్ట్రంలో భూమి అంతదున్నేవారి అధీనమైనట్లే, ఇంకా కొద్దిపాటి భూపతి ఉన్నవారు, భూదానోద్యమానికి దానాలు చేశారు. తరదలవల్ల లోయలో అపారనష్టం సంభవించినా ప్రజలు ధైర్యంకోల్పోలేదు."

"ఈ వాడు భారతదేశంతోసహా, ప్రపంచంలోని సగం దేశాలు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాయి. ఈ దారిద్ర్యాన్ని నిర్మూలించటానికి అంతా కలిసి పనిచెయ్యాలి. ఆధునికయుగంలో విజ్ఞానశాస్త్ర పురోభివృద్ధి మానవునికి బుద్ధిబిశాసం కలిగిస్తోంది. కాని దీనితో పాటు హృదయ పరిపాకంకూడా జరగాలి. అప్పుడే మానవాళికి సౌఖ్యం చేకూరుతుంది."

ముఖ్యమంత్రి శ్రీ గులామ్ మహమ్మద్ వినోబాజీకి రెండు శ్రీనగరీ చిత్రపటాలను సమర్పించి, పట్టణ చరిత్రను, ఉనికినీ, పరదపరిత్రను వివరించారు:

క్యాడ్‌బరీస్ చాక్లెట్ మీకు ఎందుకు మంచిది?



కోకో బీన్

రక్కెర

ఎందుచేతననగా దీనిలో కాఫీ హెంలో నుండువట్టి శక్తి విడువయున్ను సహజమైన సంపూర్ణ నాణ్యతయున్ను, శ్రేష్ఠమైన రక్కెర మరియు పుష్టికరమైన కోకో గింజలువున్నవి.

క్యాడ్‌బరీస్ మిల్కు చాక్లెట్ యువకులకు మనవారికి ముఖ్యవసరమైన ఆహారము. ఇది చాలా రుచిగానుండును!

క్యాడ్‌బరీ అనగా శ్రేష్ఠత!

పనుచిగుళ్ల బాధ మరియు దంతక్షయముల నివారణగురించి ఆశ్చర్యకరమైన వార్తలు

భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి అయాచితంగా వచ్చిన యోగ్యతా నిరూపక జాబులు ఫోర్‌హన్స్ టూత్‌పేస్టుయొక్క అమోఘమైన విలువను ఋజువు పర్చుచున్నవి.

ఇటీవల జరిగిన ఫోర్‌హన్స్ మెరిపే చిరునవ్వు. పోటీ కాలంలో భారతదేశమందలి అన్ని ప్రాంతాలనుంచి యోగ్యతానిరూపక జాబులు చాలా వచ్చినవి. అవి ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పనుచిగుళ్ల బాధలను దంతక్షయమును ఎట్లు పలవంతంగా పోరాడుతనదో తెలిపియున్నవి.

ఈ స్వీయ గాథలను చదవండి:

"నా పనుచిగుళ్లనుంచి అతిఘోరంగా నెత్తురు కారుతుండెను. నేను మెర్సలి టూత్ బ్రష్ సహితం వాడలాకపోయెను, అప్పుడు మా దంతవైద్యుడు ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును వాడమని సలహానిచ్చెను. అప్పటినుంచి నా పనుచిగుళ్లనుంచి నెత్తురు కారలేదు మరియు నా పండ్లు శుభ్రంగాను గట్టిగాను వున్నవి ఆదంతయు రోజూ ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును వాడుచుండుటవల్లనే అట్లు జరిగింది."

ఆయిదు సంవత్సరాల పాటు నేను దుఃఖముతో బాధపడ్డాను. నా పనుచిగుళ్లనుంచి నెత్తురు కారుచుండెను మరియు నా పండ్లు బాలా కొప్పు పెట్టుచుండెను. చాలా మంది మిత్రులు నా పండ్ల నన్నిటిని తీసివేయించుకోమని సలహానిచ్చిరి నేను అనేక మందులు వాడితిని గాని ఏమియు ఫలితం లేకపోయింది. నా దంతవైద్యుడు ఫోర్‌హన్స్‌ను వాడమని సలహానిచ్చెను ఇప్పుడు ఫోర్‌హన్స్‌ను క్రమతప్పకుండా వాడుచుండుటవల్ల. నా పండ్లు మెరిపే తెల్లగా నుండుటయేగాక నా పనుచిగుళ్లు కూడ బలంగాను గట్టిగాను వున్నవి నా పండ్ల నన్నిటిని తీసివేయించవలసి చెప్పినట్టి నా మిత్రుల సలహానుపరించి యుండిన యెడల నా గతి యేమైయుండెడిదోనని తలంచుకుంటే భయకంపితుడ నగుచున్నాను ఫోర్‌హన్స్ ఇప్పుడు నాకు నా కుటుంబానికి, మిత్రులకు అభిమాన టూత్‌పేస్టు ఐయున్నది."

"నేను పనుచిగుళ్లవల్ల ఎతరెగిని బాధ పడుచుండెనా- "నా పనుచిగుళ్లు మెత్తబడి నిరంతరమూ నెత్తురు కారుతుండెను. అనేక నాళ మాత్ర మందులను, టూత్‌పేస్టులను వాడితిని—ఏదియు గుణమివ్వలేదు, అప్పుడు నేను "పనుచిగుళ్లకోసం ఫోర్‌హన్స్" అనే ప్రచార ప్రకటన చూచుట తటస్థించి ఒక బ్యూల్ కొంటిని, ఫోర్‌హన్స్ నాకు అద్భుతమైన నివారణ గలిగించినది అది నా పనుచిగుళ్లను అద్భుతంగా గట్టిపరచినది నా వయస్సు 62 సేళ్ళ, ఇప్పుడు నా పండ్లన్నియు ఎట్టి బాధయు లేకుండా ధృఢంగా వున్నవి."

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు అమెరికాచుండలి దంతవైద్యుడైన డాక్టర్ ఆర్. జె. పోర్‌టర్ చే తయారు చేయబడినది ఫోర్‌హన్స్ ఒక్కటే పనుచిగుళ్ల కోసం డాక్టర్ పోర్‌హన్స్ గారి ప్రత్యేక కొలత పదార్థములను గలిగియున్న టూత్ పేస్టు.



ఫోర్‌హన్స్ మెరిసే తెల్లని పండ్లు మరియు ఆరోగ్యవంతమైన గట్టి పనుచిగుళ్ల కోసం ఫోర్‌హన్స్

GEOFFREY MANNERS & CO PRIVATE LTD

పదేళ్ళనాడు పోయిన ఉద్యోగం తిరిగి లభ్యం

ఏలూరు పురపాలక సంఘం అప్పీలుపై హైకోర్టు తీర్పు ఫలితం

ఏలూరు, జూలై 31: 1950 లో ఏలూరు పురపాలక సంఘంలో ఎలెక్ట్రిషియన్‌గా పనిచేసి, బర్తరఫ్ అయిన శ్రీ టి. వి. మల్లికార్జునరావును వెంటనే ఆ ఉద్యోగంలో పురపాలకసంఘం చేర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది.

హైకోర్టు ఉత్తరువులను చర్చించేందుకు ఏలూరు పురపాలక సంఘ అవసర సమావేశం నేటి సాయంకాలం జరిగింది. శ్రీ దామరాజు వెంకట్రావు అధ్యక్షతి వహించారు.

ఏలూరు పురపాలక సంఘంలో ఎలెక్ట్రిషియన్‌గా 1948 లో శ్రీ టి. వి. మల్లికార్జునరావు నియమితులైనారు. 1949 లో తుఫాన్ వచ్చినప్పుడు సరిగ్గా పనిచేయలేదనే ఆరోపణపై వారిని తాత్కాలికంగా పురపాలక సంఘం తొలగించి, 1950 మార్చిలో బర్తరఫ్ చేయడం జరిగినది. దానిమీదట తనను ఉద్యోగంలోనుంచి తీసివేయడం అక్రమమనీ, తిరిగి ఉద్యోగం ఇప్పించవలసినదిగా గూడూరు కోర్టులో శ్రీ మల్లికార్జునరావు దావా వేశారు. తీర్పు వారికిఅనుకూలంగా వచ్చింది. దానిమీదట హైకోర్టులో పురపాలక సంఘం అప్పీలు చేసింది.

శ్రీ మల్లికార్జునరావు వెంటనే తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని హైకోర్టు తీర్పు చెప్పింది. ఉద్యోగం నుంచి వారిని తీసివేసిన తేదీ నుంచి తిరిగి చేర్చుకునేవరకూ వారికి ఇవ్వవలసిన ఇంక్రిమెంట్లూ ప్రావిడెంట్ ఫండ్ విరాళం వంటి వాటన్నింటికీ వెలకు మూటికి రకమైన జీతాలు పడేలోపల పురపాలక సంఘం ఇవ్వవలసి, ఉద్యోగంలో వారిని చేర్చుకోకపోతే చట్టంప్రకారం రావలసిన జీతం వారికి చెల్లించాలనీ తీర్పులో ఉన్నది. గత 9 సంవత్సరాల పెచీలుకు కలానికీ తనిఖీగా శ్రీ మల్లికార్జునరావుకు పురపాలక సంఘం ఇవ్వవలసిన జీతం సుమారు రు. 20,000 దాకా ఉంటుందని అంచనా.

శ్రీ మల్లికార్జునరావును వెంటనే ఉద్యోగంలోకి చేర్చుకోవలసినదిగా, తీర్మానాన్ని సమావేశంలో అధ్యక్షుడు శ్రీ వెంకట్రావు ప్రతిపాదించారు. చేర్చుకోకపోతే కోర్టు ధిక్కారమౌతుందన్నారు. తీర్మానాన్ని పురపాలక సంఘం ఏకగ్రీవంగా ఆమోదించారు. (స్వ. వి.)

లోకకళ్యాణమే కవుల పరమావధి

రేపలెసభల విజ్ఞప్తి

రేపల్లె, జూలై 26: లోక కళ్యాణమే పరమావధిగా కవులు సాహిత్యాన్ని వినియోగించాలని శారదా పరిషత్తు సమావేశానికి అధ్యక్షతి వహిస్తూ శ్రీ మండలి సుబ్రహ్మణ్యం అన్నారు. శ్రీ నిమ్మగడ్డ కోటేశ్వర శాస్త్రి ప్రార్థన చేశారు. కబీరు ధార్మిక దృష్టి అనే అంశంపై శ్రీ కన్నెగంటి రాఘవయ్య ప్రసంగించారు. సామాజిక, రాజకీయాది అంశాలకు దర్పణం వంటిది సాహిత్యమని శ్రీ సు బ్రహ్మణ్యం చెప్పారు. శ్రీయుతులు పాతూరి మధుసూదనరావు, యూరగడ్డ రాఘవయ్యగారలు స్వీయ కావ్యగానం చేశారు శ్రీతుమ్మల వెంకటరత్నం వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

కళింగదళ పాజెక్టు నిర్మాణం

భోగపురం, జూలై 26: సోంపేట తాలూకా శిరిపురం ఫీర్కా రైతు సమాజ జనసభ ప్రాంతీయ పంచాయితీ అధ్యక్షులు శ్రీ పారిమురుణి చౌదరి అధ్యక్షతను జరిగింది. ఈ ఫీర్కా గ్రామాలకు ముఖ్య జలాధారమైన కళింగదళి ఆనకట్ట నిర్మాణమువలన 10,000 ఎకరముల భూమి సాగులోనికి రాగలదనీ. వర్షాభావమైనను వ్యవసాయములగునదని తీర్మానిస్తూ ప్రభుత్వమును వెంటనే ఆనకట్ట పనులు ప్రారంభించవలెనని కోరారు. శ్రీ వేపి బిశింబరో, శ్రీ బొల్లలో పాణిగ్రాహి, వి. సూర్యనారాయణ,మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ లక్ష్మణ పండా గారలు ప్రసంగించారు.

మురేకుభారతహైకమిషన్ కార్యాలయం వారదు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: కరాచీలోని భారత హైకమిషన్ కార్యాలయం మురేకు అట్టోబరులో మూతబడుతుందన్న వార్త నిజంకాదని అధికారవర్గాలవారు తెలిపారు.

పాకిస్తాన్ రాజధాని రావల్‌పిండికి మూరే దగ్గరలో నేవుంది.



మద్రాసులోని హిందూస్తాన్ వాణిజ్యమండలి త్రైమాసిక సమావేశాన్ని కేంద్రకార్మికమంత్రి శ్రీ నందా ప్రారంభించారు. మద్రాసు కార్మికమంత్రి శ్రీ వెంకట్రామన్, మండలి అధ్యక్షులు శ్రీ హెచ్. పి. కశారి ప్రభృతులు ఇందులో ఉన్నారు.

క్రీడారంగం

ఆఖరి హాకీ 'టెస్ట్'లో కెన్యాపై భారత జట్టు విజయం

భారత జట్టు—2 కెన్యా—1

నైరోబి (కెన్యా), ఆగస్టు 2: ఆఖరి హాకీ 'టెస్ట్' పోటీలో నేడు ఇక్కడ భారత జట్టు 2—1 గోల్సుతో కెన్యాను ఓడించారు.

నేటి పోటీ చాలా తీవ్రంగా సాగినది. ఆట మహావేగంగా నడిచినది.

భారతజట్టు తరఫున ప్రథమార్థంలో ఎర్మన్ సెబాస్టియన్ రెండుగోల్సు చేశారు.

ఉత్తరార్థంలో కెన్యా లెఫ్ట్ సీ పుటు మెండోంకో ఒకగోలు చేశారు.

మిశ్రాంప అవరాటిస్ సింగిల్స్ ఛాంపియన్‌షిప్

ఇపో (మలయా), ఆగస్టు 2: ప్రముఖ భారతీయ ఆటగాడు సుమంత్ మిశ్రా ఈ వేళ మలయా ఓపెన్ లాన్ టెన్నిస్ టూర్నామెంటు పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా ప్రతినిధి డబ్లియు. జేక్స్‌ను అవలీలగా ఓడించారు. స్కోరు 6-1, 6-4.

పురుషుల డబుల్స్ ఫైనల్‌లో పాకిస్తాన్‌జట్టు ఇఫ్తికార్ అహ్మద్, సయీద్ హై 6-2, 6-4 స్కోరుతో భారతప్రతినిధులు సుమంత్ మిశ్రా, ఎమ్. వి. జి. అప్పారావులను ఓడించారు.

స్త్రీల సింగిల్స్ ఫైనల్‌లో శ్రీమతి జె. కె. స్టర్లింగ్ (మలయా) 6-8, 6-8 స్కోరుతో శ్రీమతి సంగువన్ సువలితకుల (తాయిలాండు)ను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో జేక్స్, శ్రీమతి స్టర్లింగ్ 6-4, 6-2 ఇఫ్తికార్ అహ్మద్, కుమారి కాథరీన్ లియాంగ్ (మలయా)లను ఓడించారు.

కృపన్ గెలుపు

డెన్వర్ (కొలరేడో), ఆగస్టు 2: అమెరికా జాతీయ హార్డ్ కోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్ సెమిఫైనల్ లో క్రిందటి శనివారం భారత ఛాంపియన్ ఆర్. కృష్ణన్ 35 నిముషాలలో జి. ముల్లాయిని ఓడించారు. స్కోరు: 15-13, 6-2.

ఫైనల్ లో అమెరికా అంతర కళాశాల ఛాంపియన్ డబ్లియు. రీడ్‌కు కృష్ణన్‌కు పోటీ జరుగుతుంది.

సెమీ ఫైనల్‌లో స్పోర్టింగ్ యంగ్‌స్టర్స్

మద్రాసు, ఆగస్టు 3: మదరాసు యునైటెడ్ క్లబ్ టూర్నామెంటులో గత హాయంకాలం స్పోర్టింగ్ యంగ్‌స్టర్స్ 20 గోల్సుతో ఈస్ట్ ఆసియాటిక్‌ను ఓడించి, సెమిఫైనల్ రౌండు చేరుకొన్నారు.

ఆట చాలా వేగంగా నడిచినది. ఈస్ట్ ఏషియాటిక్ ఫార్వర్డ్స్ దాడులు సాగించడంలో నేర్పు చూపారు. కాని లభించిన అవకాశాలను వినియోగించుకోవలేక పోయారు.

స్పోర్టింగ్ యంగ్‌స్టర్స్ గెలుపొందడం తగివున్నది. వారితరఫున జబ్బార్, రామస్వామి చెరొక గోలు చేశారు.

అంతకుముందు జరిగిన పోటీలో బెంగుళూరు ఎం. ఇ. జి. జట్టు (క్రిందటి ఏడాది ఛాంపియన్‌షిప్ గెలిచినవారు) ఒక్కగోలుతో స్పోర్టింగ్ యూనియన్‌ను ఓడించారు. ఎం. ఇ. జి. తరఫున రైట్ ఇన్ రణ్ముగం గోలు చేశారు.

తూర్పు రైల్వేకు ఛాంపియన్‌షిప్

బొంబాయి, ఆగస్టు 1: తూర్పు రైల్వేజట్టు నిన్న కె-కి 'నాకౌట్'లో పాల్గొనడం ఆ మరుసటి రోజు టూర్నమెంటు ఫైనల్ రౌండు పోటీలను ఆకొరాడ్రిమా స్టేడియం వద్ద నిర్వహించాలని అంతర్జాతీయ బాడ్మింటన్ సమాఖ్యకు విజ్ఞప్తి చేయడానికి కొత్తగా ఇక్కడ ఏర్పడిన ఆసియా బాడ్మింటన్ సమాఖ్య నిశ్చయించినది. ఈ టూర్నమెంటును ప్రస్తుతం నేటివ్ నాక్ పద్ధతి పై నిర్వహిస్తున్నారు. ఫైనల్ రౌండు పోటీలు క్రిందటి ఏడాది ఛాంపియన్ షిప్ గెలిచిన దేశంలో జరగడం సంప్రదాయం.

అంతర్జాతీయ సమాఖ్య కార్యవర్గంలో ఇతోధికమైన ప్రాతినిధ్యం కోరడానికి కూడా ఆసియా సమాఖ్య యీ వేళ నిశ్చయించినది.

ఈ సమాఖ్యలో భర్మా, సీలోన్, హాంకాంగ్, భారతదేశం, ఇండొనీషియా, జపాన్, నేపాల్, బ్రిటిష్ ఉత్తర బోర్నియో, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, సారవాక్, ఫార్మోజా, తాయిలాండు, మలయా సభ్యదేశాలు.

మొదటి ఆసియా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ — జట్లపోటీలు, వ్యక్తుల పోటీలు కూడా — వచ్చే ఏడాది ఏప్రిల్‌లో మలయాలో నిర్వహించడానికి ఆసియా సమాఖ్య నిశ్చయించినది. ఈ టూర్నమెంటును రాంజేళ్ళ కొకపారి అకొరాడ్రిమం అనుసరించి వరుసగా అన్ని సభ్యదేశాలలో నిర్వహించడం జరుగుతుంది.

లలితశరత్ మెమోరియల్ టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు జూలై 30: లలితశరత్ మెమోరియల్ ఓపెన్ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటును గుంటూరు బ్రిడ్జిపేట యూత్ లీగ్ క్లబ్‌లో ఆగస్టు 20 నుంచి 28 వ తేదీ వరకు నిర్వహించడానికి ఏర్పాటు జరుగుతున్నది. టూర్నమెంటు సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. కె. వి. రమణశాస్త్రి తెలియ పరచుతున్నారు. ఈ టూర్నమెంట్సులో పురుషుల సింగిల్స్, డబుల్స్, స్త్రీల సింగిల్స్, డబుల్స్, పురుషుల వెటరన్స్ సింగిల్స్, డబుల్స్, 16 సంవత్సరాలలోపు వయసు కలిగిన బాలుర సింగిల్స్, డబుల్స్ పోటీలు జరుగుతాయి. పాల్గొనదగినవారు ఈనెల 12 వ తేదీలోగా కార్యదర్శి (శరత్ మెమోరియల్ ప్రెస్ ఎట్ పేటి అరండల్ పేట, గుంటూరు-2) కి దరఖాస్తులు పంపవలసి ఉంటుంది. (స్వ. వి.)

అనుములంక లిఫ్ట్ ఇరిగేషన్

శ్రీ పెబాపయ్యచే ప్రారంభోత్సవం

నరసాపురం, జూలై 25: అనుములంక సహకార లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శాసనసభ్యుడు శ్రీ పేట బాపయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈపథకంవల్ల అదనంగా 245 ఎకరాలలో వ్యవసాయానికి నిమ్న సస్యయి అవుతాయి. సభకు అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ ఇ. విప్రసాదరావు అధ్యక్షత వహించారు. పూటుకూరు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ రామిశెట్టి వేణుగోపాలరావు, శ్రీయుతులు కశారు నరసింహారావు, వి. అప్పల నరసయ్య, కె. వి. సుబ్బారావుగారలు ప్రసంగించారు. ఈ సహకార సంఘం డైరెక్టర్లు శ్రీయుతులు వేచిసేని విశ్వనాథరావు, మూరా గుండ్లు, జగన్నాథం డి. వెంకటరెడ్డి, ఎ. చినకోటిరెడ్డి, కె. చినవెంకటకృష్ణరావుగారలు కృషిని సభాధ్యక్షుడు శ్రీ ప్రసాదరావు ప్రశంసించారు.

ఖమ్మంజిల్లా సోషలిస్టు డెమొక్రాటిక్ పార్టీ కార్యవర్గం

ఖమ్మంపేట్టు, జూలై 27: నిన్న సాయంత్రం ఖమ్మంజిల్లా డెమొక్రాటిక్ పార్టీ ప్రజా సోషలిస్టుపార్టీ కార్యకర్తల సంయుక్త సమావేశం జరిగింది. శ్రీయుతులు పి. తిరుమలరావు, కంగవరపు లక్ష్మీనారాయణ, మాదిరాజు రామకృష్ణరావు, కొత్తూరి జోగారావు, తిరితిరి ప్రముఖులు పార్టీల పలీనావశ్యకతను గురించి, ప్రజాస్వామికం అభివృద్ధికావలసిన అవసరాలను గురించి ప్రసంగించిన అనంతరం, కార్యకర్తలందరి అంగీకారంతో "జిల్లా సోషలిస్టు డెమొక్రాటిక్ పార్టీ"కి నూతన కార్యవర్గం యేర్పాటయింది.

అధ్యక్షులు: శ్రీ కంగవరపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ కందిబండ లక్ష్మీనరసింహారావు, కార్యదర్శులు: శ్రీయుతులు పింగిలి తిరుమలరావు, గోళ్ళ వెంకటేశ్వరరావు, కె. సత్యనారాయణరావు, కోశాధిపతి: శ్రీ పాదిలె భిక్షం. సభ్యులు: శ్రీయుతులు పిట్టల రాములు, కోనాపట్టాభిరామయ్య, పి. వెంకటరాజు, పలివెల రామగోపాలరావు, పెల్లంకి సుబ్బారావు, హైదరాలీ, పూకే నాగమయ్య, వంకాయలపాటి శ్రీనివాసరావు, గండ్ర సుబ్బారెడ్డి, చాగంటి రంగారావు, రావులపాటి సత్యనారాయణరావు, పొట్ల దానయ్య, కంకిపాటి జగన్మోహనరావు, పరచ కృష్ణారావు, సెట్టి రాములు. (స్వ. వి.)

వివిధ శాస్త్రాలలో డాక్టరేట్ ప్రదానం

బాపట్లెరు, జూలై 31: ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేటు ఈ క్రింద పేర్కొన్నవారికి ఆయాశాస్త్ర విజ్ఞాన విషయాలలో డాక్టరేట్ బిరుదు ప్రదానం చేసింది

శ్రీ పి. బొత్తెశ్వరరావు, శ్రీ బి. బి. జి. శర్మ (భూగర్భశాస్త్రం)

శ్రీ హెచ్. యస్. రామారావు (పదార్థ విజ్ఞానశాస్త్రం)

శ్రీమతి హెచ్. మహేశ్వరీ దేవి (వృక్షశాస్త్రం.)

శ్రీ వెంకటేశ్వర నాట్యకళా పరిషత్తు

తిరుపతి, జూలై 26: తిరుపతిలోని సాంస్కృతిక సంఘముల సమాఖ్య శ్రీ వెంకటేశ్వర నాట్యకళాపరిషత్తు ఆధ్వర్యాన నాటకాల పోటీలు ఇవాళ్ళ ప్రారంభమైనవి. హైదరాబాదు, సామర్లకోట, కాపటవిజయవాడ, మదరాసు, నెల్లూరు, అనంతపురం, బంగోలు, గుంతకల్లు తెనాలి తిరతో ప్రాంతాలవారికి సమాజాలు పోటీలలో పాల్గొంటున్నవి. ఆగస్టు 5 వ తేదీ దాకా ఈపోటీలు జరుగుతుంది.

గ్రామీణ గృహ నిర్మాణ పథకం

రాష్ట్ర మంత్రుల సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాలు

న్యూఢిల్లీ, జూలై 31: గ్రామ గృహ నిర్మాణ ప్రాజెక్టుల పథకాన్ని మార్పు చేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించారు. కొన్ని నిర్ణీత గ్రామాలలో సమ్మర్దాన్ని తగ్గించడానికీ, అదనపు నివేశనస్థలాల సేకరణ, వీధులు, ఉమ్మడి భవనాల నిర్మాణం అవసరమై, గ్రామ ప్రజలుఅన్యోన్యాంగీకారంతో సమకూర్చుకోలేని పక్షంలో, ఇండ్ల స్థలాలను సేకరించడానికి పై పథకం క్రింద లభ్యమయ్యే ఋణాలలో కొంత మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగించుకోడానికి వీలుగా ఆ పథకాన్ని మార్పు చేయనున్నారు. సేకరించిన స్థలంలో యితర సౌకర్యాల కల్పనకు అవసరమైన ధనాన్ని ఇందుకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యితర పథకాల ద్వారా పొందవచ్చును. మంజూరుచేసిన ఋణాలను గ్రహీతలవద్ద నుంచి ఏవిధంగా రాబట్టుకోవలసింది రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయానికి వదిలివేయబడింది. అయితే స్థలం ఖరీదును, గృహ నిర్మాణానికి యిచ్చే ఋణాన్ని గ్రామ గృహ నిర్మాణ పథకంలో పేర్కొన్నట్లుగా 20 సంవత్సరాలలోగా రాష్ట్ర ప్రభుత్వాలు రాబట్టుకోవాలి.

కిందటేడు ముస్సూరీలో జరిగిన గ్రామ గృహ నిర్మాణ వ్యవహారాల గోష్ఠి చేసిన నిర్ణయాలూ, 1958 అక్టోబరులో డార్జిలింగులో జరిగిన రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రుల సమావేశం చేసిన సిఫార్సుల దృష్ట్యా ప్రభుత్వం పై నిర్ణయాలు చేశారు.

మురికివాడల నిర్మూలన పథకం పద్ధతిలో గ్రామప్రాంతాలలోకూడా అన్నీ హంగులూగల స్థలాలను సిద్ధంచేసి గ్రామ గృహ నిర్మాణ సమస్యను కొంతవరకూ పరిష్కరించవచ్చునని ముస్సూరీగోష్ఠి వెల్లడించిన అభిప్రాయాన్ని కార్యరూపంలోకి తెచ్చేందుకు వీలుగా ఈ పథకాన్ని మరికొంత మార్చాలని కూడ నిర్ణయించారు. గ్రామప్రజలలోని పేదవారు తమ కాయకష్టంతో గుడిసెలను నిర్మించుకోడానికి వీలుగా అభివృద్ధి చేయబడిన నివేశన స్థలాల ఖరీదును ఆయా వ్యక్తులకు యిచ్చినబుణం క్రింద పరిగణించి 20 సంవత్సరాలలోగా రాబట్టుకోవాలని గృహనిర్మాణ మంత్రుల సమావేశం చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వం అంగీకరించారు. అభివృద్ధి చేయబడిన స్థలాన్నుక్కడ ఖరీదు గృహ నిర్మాణానికిచ్చే ఋణం మొత్తంలో నాల్గోవంతుకు మించరాదు. ఈ పథకం క్రింద ఎంచుకొన్న గ్రామాలకు యితర అభివృద్ధి కార్యక్రమాలకు లభించే ధనం పూర్తిగా వినియోగమయ్యేట్లు చూడడానికి అభివృద్ధి కృషిని సమన్వయ పరచడానికి ఆయా ప్రభుత్వశాఖల ప్రతినిధులతో ఒక ప్రత్యేక సంఘాన్ని నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వాలకు సలహా యిచ్చారు. జిల్లాల స్థాయిలో కూడ జిల్లా కలెక్టరు అధ్యక్షుడుగా, జిల్లా శాఖల అధికారులు సభ్యులుగా పై విధమైన సంఘాలను నెలకొల్పాలనికూడ సూచించారు.

ఈ గృహ నిర్మాణ పథకాలు గ్రామాభ్యుదయ దృష్టితో అమలు జరగాలని, బ్లాకుల ప్రధాన కార్యాలయాలు పాఠశాలలు, ఆస్పత్రులు, పంచాయితీ కార్యాలయ భవనాలు, ఉమ్మడి కేంద్రాలు, బ్లాకుల సిబ్బందీ, గ్రామ సేవకులకు వసతిగృహాలూ మొదలైనవాటికి ప్రాధాన్యం యివ్వాలని గృహనిర్మాణ మంత్రుల సమావేశం చేసిన సిఫార్సును ప్రభుత్వం అంగీకరించారు. లోగడ వున్న ఇళ్ళకు కొద్దిపాటి మరమ్మతులుంటే, సమాజ వికాసశాఖ సిబ్బందీ సహకారంతో, సమాజవికాస కార్యక్రమాలకు మంజూరైన ధనంతో పరస్పర సహాయ ప్రాతిపదికపై కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ముందంజ వేయాలన్న సిఫార్సుతో కూడ ప్రభుత్వం ఏకీభవించింది.

ఋణాల స్వరూపం

గృహ నిర్మాణానికి వ్యక్తులకు యిచ్చే ఋణాలు స్వాధీనమైనంతవరకూ గ్రామ సహకార సంఘాలు వుత్పత్తి చేసిన భవననిర్మాణపరికరాలరూపంలో వుండాలనిచేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించారు. అయితే ఈ ఋణ సహాయాన్ని సహకార సంఘాలవద్ద నుంచి గాని యితరత్రాగాని భవన నిర్మాణ పరికరాలను పెద్ద మొత్తాలలో ఖరీదు చేయడం యిప్పుడు సముచితం కాదని ప్రభుత్వం భావించింది. అదే వ్యక్తులకు మంజూరైన ఋణాల మొత్తాలకు గృహ నిర్మాణ పరికరాలను విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలతో ఏర్పాట్లు చేయవచ్చును. వాటి ఖరీదును వ్యక్తులే నేరుగా సహకారసంఘాలకు చెల్లిస్తారు.



అప్రెంటిస్ షిప్ స్కూలు, నేవల్ డాక్ యార్డ్, బొంబాయి, ప్రవేశ పరీక్ష

నేవల్ డాక్ యార్డు అప్రెంటిస్ స్కూలులో జనరల్ అప్రెంటిస్ షిప్ (సివిలియన్)లో ప్రవేశమునకుగాను, 1-9-59 తేదీ నాటికి 15-17 సం॥ మధ్య వయసుగల బాలురకు, దేశమంతటా గల రిక్రూటింగు సెంటర్లలో 1959 సెప్టెంబరు/అక్టోబరు నెలల్లో ఒకపోటీ పరీక్ష జరుగుతుంది. షెడ్యూలు కులాలు/తెగల అభ్యర్థులకు వయోపరిమితి 5 ఏళ్ళవరకు సడలింపబడుతుంది. వచ్చేసంవత్సరం మెట్రిక్యులేషన్ ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షకు కూర్చొనగల క్లాసు (రెండవ ఫారం)లో ఇప్పటికి కృతార్థులై వుండాలి

షెడ్యూలు కులాల వారికి 12½% ఖాళీలున్నూ, షెడ్యూలు తెగల అభ్యర్థులకు 5% ఖాళీలున్నూ కేటాయింపబడ్డాయి.

అభ్యర్థులకు వసతి, భోజనం దుస్తులు ఉచితంగా ఇచ్చి, నెలకు రు. 25 లు స్టయిఫెండు ఇస్తారు.

దరఖాస్తు ఫారములు, శిక్షణకాలంలో బస, భోజనం, అప్రెంటిస్ షిప్ పూర్తి అయాక ఉద్యోగ అవకాశాలు మొదలైన వివరాలు దగ్గరలోని రిక్రూటింగు ఆఫీసు/సెంటరు నుండి పొందవచ్చును.

దరఖాస్తులు ఆఫీసు/సెంటరులో దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరు తేదీ 1-9-1959.

D A 59/132



Printed and Published for Nageswara Rao, States (Private) Ltd by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St. Madras-1 Editor: S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.